సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com

బుధవారం 26 జూన్ 2024 పేజీలు 8



రైల్వేలో 18,799 ఉద్యోగాలు 2లో...




# విద్యావ్యవస్థకు 'విషమపరీక్ష'




ప్రశాంతంగా ఉండండి! చదవండి!! 2లో...




ఎకానమి 5లో...



జాగ్రఫీ 7లో...



# ప్రశాంతంగా ఉండండి! చదవండి!!

**మనం చేసే ప్రతి పని గురించి ముందుగా ఆలోచించాలి. అదికూడా ప్రశాంతంగా. మరి ప్రశాంతంగా అంటే ప్రశాంతత కావాలి. నిజంగా ఈ రోజుల్లో ప్రశాంతత ఉందా? అసలు మనకు ప్రశాంతత కుదురుతుందా? ప్రశాంతత ఉంటేనే ఏకాగ్రత కుదురు తుంది. కుదిరితే లక్ష్యం సాధిస్తాం. చెప్పకోవటానికి సింపుల్ గానే ఉంటుంది. ఆచరణలో పాటించిన వారే ఏదయినా సాధించగలరు.**

ఇటీవల ఒకమ్మాయి నాకు ఫోన్ చేసి సర్! గ్రూప్-2 వాయిదా పడదా? ప్రశాంతత లేదు సర్, అసలు చదివింది ఎక్కడం లేదు సర్. మీరు కొద్దిగా క్లారిటీ ఇవ్వండి సర్ అని అడిగినపుడు ఆ అమ్మాయి గొంతు లోని ఆర్ద్రత, ఒక రకమయిన భయం తెలుస్తున్నాయి. నిజమే, చదవాలంటే ప్రశాంతత కావాలి. గందరగోళం అయితే ఎలా చదవగలరు?


ఒక మనిషికి ఒకేసారి పదిపనులు చెప్పినపుడు ఖచ్చితంగా ఎనిమిది పనులు మరచిపోతాడు. అన్నీ పనులు చేసుకువస్తానని చెపుతాడు. కానీ కొద్దిపనులే జరుగుతాయి. కారణం అతని మదిలో మీరు చెప్పిన పది పనులే కాకుండా ఇంకో పద్దెనిమిది పనులుంటాయి. కనుక రిజల్ట్స్ రెండు పనులు పూర్తి కావటమే జరుగుతుంది.

మనం త్వరగా ఎదుటివారికి ఇన్ఫ్లూయన్స్ అయిపోతాము. దీనివల్ల మనం మరిచిపోయేది మన ఒరిజినాలిటీని. ఆ ఇన్ఫ్లూయన్స్‌కి లోబడి ఆ గాలిలో కొట్టుకుపోయి కాలం కరిగిన మీదట గాని మనకు తత్వం బోధపడదు. అప్పుడు మనకు మిగిలేది ఏమీ ఉండదు. కనుక మనకి దేవుడిచ్చిన శక్తులు ఉన్నాయి. మన ప్రణాళిక మనకు ఉంది. మన సొంత ఆలోచన మనకు ఉంది. మన ప్రత్యేకత మనకు ఉంది. కనుక ఎప్పటికీ ఎదుటివారి ఫీలింగ్స్ మనవి కావు. మనవి మనవే. దీనిని సరిగ్గా పోటీ పరిక్షలకు అన్వయించుకోవచ్చు. ఎగ్జాంలో నిలిచి గెలిచిన విజేతలు ధారాళంగా సామాజిక మాధ్య మాలలో ఇంటర్వ్యూలు ఇస్తుంటారు. అది చదివాం, ఇది చదివాం, ఇన్ని గంటలు కష్టపడినాం, అన్ని గంటలు కష్టపడినాం అని. దీన్ని చూసిన మనం అలానే కావాలని ఎదుటివారిని చూసి వాతలు పెట్టుకోవటానికి ప్రయత్ని స్తాం. ఈలోగా ఒక రిక్రూట్‌మెంట్ పోతుంది. కనుక మీరు మీరే. మిమ్మలను ఎవరూ రీప్లేస్ చేయలేరు. ఇది గుర్తించండి.

పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యే మీరు మానసికంగా బలంగా లేకపోతే ఎలా? నీటిలోని కాగితపు పడవ లాగా ఎటుపడితే అటు కొట్టుకుపోతామంటే ఎలా? కుదరదు. ఈ గవర్నమెంట్ ఉద్యోగాలున్నాయి చూడండి, ఇవి సాధనకు అకుంటిత దీక్ష అలవర్చుకోవాలి. ఊరిక ఊరి కనే కళ్ళనీళ్ళు పెట్టుకోకూడదు. ప్రయత్నం చేస్తున్నాం. కొండను దారంతో లాగడం లేదు. కొండ ఎక్కుతున్నాం, ఎక్కుతాం. ఎక్కి తీరతాం. పదమూడేళ్ళ మాలోవత్ పూర్ణ అప్పట్లో ఎవరెస్ట్ పర్వతం ఎక్కలేదా? మనమూ అంతే. పరీక్ష వాయిదా పడుతుంది అని ఎవరో పుకారు లేపుతారు. లేదు పడుతుందంట! అని మరికొందరు పుకారు లేపుతారు. ఇవన్నీ నమ్ముకుంటూ ఆలోచిస్తే ఎలా? మన చదువు ఎవరు చదవాలి? మన తల్లిదండ్రులు చదవాలా?

నేను గమనిస్తున్నాను. దాదాపుగా ఒక ఇరవై రోజుల నుండి చాలామంది సరిగ్గా ప్రిపరేషన్ చేయడం లేదు. జరిగేది జరగక మానదు. ముందు చదవండి. అది కూడా ప్రశాంతంగాను. సరే, వాయిదా పడలేదనుకోండి. అందరితో పాటు మీరూ రాస్తారు. వాయిదా పడిందను కోండి, అందరితోపాటు మీరే రాస్తారు. రెండిటి మధ్య పెద్ద తేడా ఉండదు. సబ్జక్టులో ఎవరికీ పరిపూర్ణత రాదు. పరీక్ష రేపనగా ఈ రోజు కూడా చదువుతుంటాం. మరి తృప్తి ఎక్కడిది? కనుక గ్రూప్-2 మెయిన్స్ (ఎపిపిఎస్సీ) ఒక నెలో, నెలన్నరో వాయిదా పడితే మంచిది. ఆ దిశగా మన ప్రయత్నాలు జరుగు తూనే ఉన్నాయి. అది అవుతుంది, మీరు చదవండి.

**గ్రూప్-2 వాయిదా పడదా? ప్రశాంతత లేదు సర్..ఇది సగటు అభ్యర్థి ఆవేదన. పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యే మీరు మానసికంగా బలంగా లేకపోతే ఎలా? నీటిలోని కాగితపు పడవ లాగా ఎటుపడితే అటు కొట్టుకుపోతామంటే కుదరదు. పోటీ పరీక్షల ప్రిపరేషన్ అనేది సంతోషంతో చేయవలసిన పని. ఈసారి ఎలాగయినా జాబ్ కొట్టి తీరాలి! అన్న ధృడ నిశ్చయం పెట్టుకోండి. ఈ పుకార్లు షికార్లు తాత్కాలికమే వీటి మాయలో పడి కొట్టుకుపోకండి. మనం ఏది ఆశిస్తే ప్రకృతి అదే ఇస్తుంది. కొంత వెనకా ముందు జరగవచ్చు. కానీ పొందటం గ్యారెంటీ.**



పోటీ పరీక్షల ప్రిపరేషన్ అనేది సంతోషంతో చేయవలసిన పని. బాధతో, ఇబ్బందితో కాదు. సంతోషం అనే సరిహద్దులు దాటకుండా సబ్జక్టులో హద్దులు పెట్టుకొని చదవండి. నేను ఈ ఆర్టికల్ రాయడం ప్రారంభించినపుడు బయట ఎర్రటి ఎండ కాస్తుంది. ఈ ఆర్టికల్ రాస్తున్న మధ్యకి వాతావరణం ఒక్కసారిగా మారిపోయి వర్షం దంచి కొడుతోంది. అంటే మనం ఏది ఆశిస్తే ప్రకృతి అదే ఇస్తుంది. కొంత వెనకా ముందు జరగవచ్చు. కానీ పొందటం గ్యారెంటీ.

ఈసారి ఎలాగయినా జాబ్ కొట్టి తీరాలి! అన్న ధృడ నిశ్చయం పెట్టుకోండి. ఈ పుకార్లు షికార్లు కామనే అనుకోండి. తాత్కాలికమే అనుకోండి. వీటి మాయలో పడి కొట్టుకుపోకండి. మీకున్న అన్ని పనులు ఆపేసి ఇదొక్క పనే ధ్యేయంగా మీరు పరీక్షలకి ప్రిపేరవు తున్నారు. ఆలోచించండి - ప్రభుత్వ సర్వీసు వస్తే పేదలకు సేవ చేయవచ్చునే కదా! మీరు నిజాయితీగా ప్రిపేరవుతున్నారు. కనుక మీరు ప్రిపరేషన్‌ని కొనసాగించండి.

మాలిక్-ఇ-మైదాన్ (మాస్టర్ ఆఫ్ ద వార్ ఫీల్డ్) అని తళ్ళికోట యుద్ధంలో ముస్లిందక్కన్ కూటమి ఉపయో గించిన ఫిరంగి పేరు. కంచు ఫిరంగి పేరు. ఇలాంటి ఫిరంగుల దెబ్బకి 500సంవత్సరాల విజయనగరం కుప్పకూలిపోయింది. మణులు, మాణిక్యాలు, వజ్రాలు, రత్నాలు, వైఢూర్యాలు రాసులుగా పోసి అమ్మిన విజయనగర నేల స్మశానాన్ని తలపించింది. చిట్టచివరి అతిపెద్ద హిందూ రాజ్యం విజయనగరం పతనం అయింది. ఇది ఇపుడు ఎందుకు చెపుతు న్నానంటే 'విజయనగర రాజులు తళ్ళికోట యుద్ధంలో ఓడిపోవటా నికి ప్రధాన కారణం ఏమిటని అడిగారు. ఆన్సర్ వచ్చి బహ్మనీల ఫిరంగి దళం అని ఆన్సర్ చేయాలి. కొంత మంది అంటారు అళియ రామ రాయలి అత్యుత్సాహం, మితిమీరిన ఆత్మవిశ్వాసం, అహంకారం, ప్రశాంతత లేని మనస్తత్వం అని. ఇది కూడా నిజం. విజయనగరం అనే మహా సామ్రాజ్యం చిందరవందర మనస్తత్వం కలిగిన ఒక ముసలి మనిషి 80 సంవత్సరాల అళియరాయలు వల్ల పతనం కావల్సి వచ్చింది. సదాశివరాయలి వద్ద మంత్రిగా చేరిన కృష్ణదేవరాయలి అల్లుడు అళియరాయ రాయలు చేసిన ప్రశాంతత లేని పనుల వల్ల విజయనగర విధ్వంసం జరిగింది.

తాను ఖాళీగా ఉన్నపుడల్లా బహుమనీ రాజ్యాల్లో చొరబడటం వారికి చెందిన బంగారు నాణేలు కరిగించడం, వాళ్ళ ఐదుగురి మధ్య (బీజాపూర్, బీదర్, అహ్మద్‌నగర్, గోల్కొండ, బీహార్) చిచ్చు పెట్టడం, చలిమంటలు కాచుకోవడం ఇదీ అతని వరస. చివరకు ఐదుగురు ఒకటయి విజయనగరాన్ని పతనం చేసారు. హంపి విధ్వంసం మూడు నెలలు సాగిందట. మిగతా ఆరు నెలలు విజయనగరమంతటా ధ్వంస రచన జరిగింది. చనిపోయిన వారి శవాలను పీక్కుతినటానికి ఆకాశంలో రాబందులు ఆర్నెల్లు కనిపించాయట. చూసారా, ప్రశాంతత లేని ఒక వ్యక్తి వల్ల ఒక రాజ్యమే కూలి పోయింది. మరి పోటీ పరీక్షలకి ప్రిపేరవుతున్న మనం ఎంత ప్రశాంతంగా ఉండాలి.



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## కరెంట్ అఫైర్స్: జీఎస్టీ కౌన్సిల్ సమావేశం నిర్ణయాలు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు పాల్గొన్నారు. సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

- జిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 73 కింద జారీ చేసిన డిమాండ్ నోటీసులపై వడ్డీ, పెనాల్టీని మినహాయిం చాలని జిఎస్‌టి కౌన్సిల్ సిఫార్సు చేసింది.
- ప్లాట్‌ఫారమ్ టిక్కెట్లు వంటి సేవలను భారతీయ రైల్వే GST నుండి మినహాయించింది.
- విమానాల విడిభాగాలపై ఐదు శాతం,కోళ్ల ఫారాల యంత్రాలపై 10 శాతం,పాల డబ్బాలపై ఏకరీతి రేటు 12 శాతం జీఎస్టీ వర్తిస్తుంది
- పన్ను అధికారులు అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో అప్పీళ్లను దాఖలు చేయడానికి 20లక్షల రూపాయల పరిమితిని జీఎస్టీ కౌన్సిల్‌సిఫార్సు చేసింది. ఇందులో హైకోర్టుకు రూ.కోటి, సుప్రీంకోర్టుకు రూ.2కోట్ల పరిమితిని నిర్ణయించారు.
- విద్యాసంస్థల వెలుపల హాస్టళ్ల ద్వారా వచ్చే ఆదాయా నికి జీఎస్టీ కౌన్సిల్ ప్రతి వ్యక్తికి నెలకు రూ.20,000 పన్ను మినహాయింపు ఇచ్చింది.
- ఎరువుల రంగాన్ని ప్రస్తుతం ఐదు శాతం జీఎస్టీ నుంచి మినహాయించాలని సిఫార్సు చేసింది.



## రైల్వేలో 18,799 ఉద్యోగాలు..

దేశవ్యాప్తంగా అన్నీ రైల్వే రీజియన్లలో భారీగా కొలువుల భర్తీకి రంగం సిద్ధమైంది. ఈ ఏడాది ప్రారంభంలో వివిధ రైల్వే జోన్లలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ లోకో పైలట్ ఉద్యోగాల భర్తీకి భారతీయ రైల్వే శాఖ ప్రకటన విడుదల చేసి మొత్తం 5,696 అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపింది. ఇప్పుడు ఆ పోస్టులను భారీగా పెంచుతూ మరో ప్రకటన విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా వివిధ రైల్వే జోన్లలో ఉన్న ఖాళీల దృష్ట్యా మొత్తంగా 18,799 ఏఎల్‌పీ పోస్టులు భర్తీ చేయనున్నట్లు ఆర్ఆర్‌బీ భోపాల్ ఒక ప్రకటనలో వెల్లడించింది. దీనికి సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడిస్తారు ఏమైనా సందేహాలు ఉంటే అధికారిక వెబ్‌సైట్‌ను https://indianrailways.gov.in చూడాలి.

**డీఏవో పోస్టులకు హాల్ టికెట్లు**

తెలంగాణ రాష్ట్రంలో 53 డివిజనల్ ఎకౌంట్స్ అధికారుల (డీఏవో) పోస్టుల భర్తీకి సంబంధించిన రాత పరీక్ష జూన్ 30వ తేదీ నుంచి జులై 4 వరకు ఆన్‌లైన్ విధానంలో రాతపరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 2 పేపర్లకు ఈ పరీక్ష జరుగుతుంది. ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు పేపర్ 1 పరీక్ష, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పేపర్ 2 పరీక్ష జరుగుతుంది. జూన్ 25 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## విద్య, ఉద్యోగ సమాచారం

**తెలంగాణ ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు**

తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను విడుదల చేసింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ రెండింటినీ ఒకేసారి విడుదల చేశారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులు ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ నుంచి ఫలితాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. తాజా ఫలితాల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 63.86 శాతం ఉత్తీర్ణత నమోదవగా, సెకెండ్ ఇయర్‌లో 43.77 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.




# విద్యావ్యవస్థకు 'విషమపరీక్ష'



**దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు హాజరైన 'నీట్' పరీక్ష పత్రం ముందే బయటకు వచ్చిందని, పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగాయనే విషయం పై కేసులు కోర్టు పరిధిలో ఉండగానే జాతీయ అర్హత పరిక్ష (నెట్) ప్రశ్నాపత్రం లీకై పరిక్ష రద్దు కావటం, తరువాత సియస్ఐఆర్ నెట్, నీట్ పీజీ పరిక్షలను వాయిదా వేయడంతో విద్యార్థి లోకం విస్తుపోయింది. నెలల తరబడి కఠోరశ్రమ చేసిన విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది. వారి శ్రమ బూడిదలో పోసిన పన్నీరైంది. లీకుల మాఫియా చేతిలో విలవిల్లాడిపోతూ విషమ పరీక్ష నెదుర్కొంటున్న విద్యావ్యవస్థను సమూలంగా సంస్కరించాల్సిన సరైన సమయం ఇదే..!**

ఎంబీబీఎస్ కోర్సులో ప్రవేశానికి నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (నీట్) వ్యవహారం దేశాన్ని కుదిపేస్తోంది. ఏకంగా 67 మందికి ఫస్ట్ ర్యాంకు రావడం, 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం వివాదాస్పదమయ్యింది. 67 మంది విద్యార్థులు ఆలిండియా ఫస్ట్ ర్యాంకును,నూరు శాతం మార్కులతో సాధించడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**గందరగోళంలో 'నీట్' కౌన్సిలింగ్ :**

వైద్య విద్యలో ప్రవేశాలకు నిర్వహించే నీట్ పరిక్షలో బీహార్‌లో పేపర్ లీకైనట్లు వచ్చిన వార్తలతో అనేక మంది సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై స్పందించిన కోర్టు విచారణ చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించినా విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా కౌన్సిలింగ్ వాయిదాకు నిరాకరించింది.

ప్రభుత్వ విచారణలో బీహార్‌లో పేపరు లీకైనట్లు ప్రాథమికంగా తేలటంతో దీని భవితవ్యం సందిగ్ధంగా మారింది. మరోవైపు నీట్ పరీక్షలో కొంతమంది విద్యార్థులకు సమయాభావం కారణంగా ఇచ్చిన గ్రేస్ మార్కులు గందరగోళానికి దారితీసాయి. కోర్టు తీర్పుతో ఆ గ్రేస్ మార్కులు రద్దు చేసి వారికి తిరిగి పరిక్ష నిర్వహించాలని నిర్ణయించారు.

**యూజీసీ-నెట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ ..**

ఎన్‌టీఏ నిర్వహించిన నీట్-యూజీ పరీక్షలో అక్రమాలు జరిగాయని ఆరోపణల వివాదం కొనసాగుతుండగానే ఎన్‌టీఏనే జరిపిన యూజీసీ-నెట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ కావడంతో పరీక్ష జరిగిన మరునాడే రద్దు చేసింది. నీట్, నెట్ ప్రశ్నాపత్రాల లీకేజీలు, అవకతవకల ఆరోపణలపై వివాదం కొనసాగుతుండగానే జాతీయ పరీక్ష సంస్థ(ఎన్‌టీఏ) మరో కీలక నిర్ణయం తీసుకుంది. సీఎస్ఐఆర్-యూజీసీ నెట్ (సైన్స్ కోర్సుల్లో పీహెచ్‌డీ ప్రవేశాలు, అసిస్టెంట్ ప్రొఫెసర్, జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌లకు అర్హత పరీక్ష) ను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. పరీక్షల కొత్త తేదీలను తర్వాత ప్రకటిస్తామని ఎన్‌టీఏ తెలిపింది.

**నీట్ పీజీ పరిక్ష వాయిదా :**

గందరగోళ పరిస్థితులు నెలకొనడం, ఎన్‌టిఎ విశ్వసనీయత దెబ్బతినటంతో నీట్ పీజీ పరీక్ష సైతం వాయిదా వేసారు. పరిక్ష ముందు రోజు అకస్మాత్తుగా వాయిదా వేయడంతో విద్యార్థులు అయోమయంలో పడి తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. అనేక వ్యయప్రయాసలకోర్చి చేసిన ప్రిపరేషన్ వృధా అయిందని మధన పడుతున్నారు. కోచింగ్‌లకు వెచ్చించిన వేల రూపాయలను తలచుకొని దిగులుపడుతున్నారు. నీట్ పీజీ పరిక్ష వాస్తవానికి మార్చిలోనే నిర్వహించాల్సి ఉంది. ఈ పరీక్ష ఇప్పటికే మూడుసార్లు వాయిదా పడింది. ఫలితంగా విద్యా కాలెండర్ అస్తవ్యస్తమౌతోంది.


కె.రాధాకృష్ణన్ రణదీప్ గులేరియా బీజే రావు

**రాధాకృష్ణన్ కమిటీ**

**కమిటీ ఇదే..**

చైర్మన్: కె.రాధాకృష్ణన్ (ఇస్రో మాజీ చైర్మన్)

**సభ్యులు**

- రణదీప్ గులేరియా (ఢిల్లీ ఎయిమ్స్ మాజీ డైరెక్టర్)
- బీజే రావు (హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ వైస్ ఛాన్సలర్)
- కె.రామమూర్తి (మద్రాస్ ఐఐటీ గౌరవ ప్రొఫెసర్)
- పంకజ్ బన్సల్ (పీపుల్ స్ట్రాంగ్ సహ వ్యవస్థాపకుడు, కర్మయోగి భారత్ బోర్డు సభ్యుడు)
- ఆదిత్యా మిత్తల్ (ఢిల్లీ ఐఐటీ డీన్)
- గోవింద్ జైస్వాల్ (కేంద్ర విద్యాశాఖ సంయుక్త కార్యదర్శి)

**లీకుకు కారణాలు......**

బై.పి.సి. విద్యార్థుల అంతిమ లక్ష్యం మెడిసిన్‌లో సీటు సాధించడం. అందుకు గల ఏకైక మార్గం 'నీట్' పరిక్షలో మంచి ర్యాంకు సాధించడం. ప్రతి సంవత్సరం దాదాపు 25లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవుతారు. కానీ ఉన్న సీట్లు సుమారుగా లక్ష మాత్రమే. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 706 మెడికల్ కాలేజీలు ఉండగా వాటిలో 1,08,940 సీట్లున్నాయి. దీనిలో వివిధ రిజర్వేషన్లు, మళ్ళీ నేషనల్ పూల్‌లో కొన్ని సీట్లు ఉంటాయి. ఫలితంగా తీవ్రమైన శ్రమ చేస్తే గాని సీటు రాదు. అందువల్ల అడ్డదారిలో సీటు సంపాదించాలనుకునేవారు అక్రమ మార్గంలో పేపరును పొంది ర్యాంకు సంపాదించడం కోసం దళారులను ఆశ్రయిస్తు న్నారు. వీరికి రాజకీయ నాయకుల అండ, అధికారుల తోడ్పాటు వల్ల పరీక్షా పత్రాలు నల్లబజారుకు వెళుతున్నాయి. ఇటీవల నీట్ ప్రశ్నాపత్రం ఒక్కో విద్యార్థి 30-50 లక్షలకు కొన్నామని చెప్పటం దీనికి నిదర్శనం.




**ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తుండటం**

నీట్‌ను ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తుండటంతో పలు రాష్ట్రాల్లో పేపర్ లీకేజీ ఘటనలు జరుగుతున్నాయి.

**మాస్‌కాపీయింగ్**

కొన్నిచోట్ల పరీక్షా కేంద్రాల్లో మాస్‌కాపీయింగ్ జరుగుతున్నదని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్. రాజస్థాన్, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో ప్రశ్నాపత్రం లీక్ అవడం, ఇన్విజిలేటర్లు సాయం చేయడం వంటి అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కారణంగానే ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులకు ఎక్కువ ర్యాంకులు వస్తున్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజా పేపర్ లీకేజీ ఉదంతం అందుకు మరింత బలాన్ని చేకూరుస్తున్నది.

**ఆల్ ఇండియా కోటా**

సాధారణంగా వివిధ రాష్ట్రాల్లోని కళాశాలల్లోని 15 శాతం సీట్లు ఆల్ ఇండియా కోటా కిందికి వస్తాయి. నీట్‌లో మంచి ర్యాంకు వచ్చినవారికే ఈ సీట్లు దక్కుతాయి. అవకతవకల కారణంగా ఉత్తరాది విద్యార్థులకు నేషనల్ పూల్ కోటాలో ఎక్కువ సీట్లు వస్తున్నాయనే విమర్శ ఉంది. ఎయిమ్స్ లాంటి ప్రతిష్ఠాత్మక వైద్య విద్యాసంస్థల్లోనూ వారే ప్రవేశం పొందుతున్నారు.

**పోటీ అధికం**

వైద్య కళాశాలలో ప్రవేశాలకు పోటీ అధికంగా ఉంటుంది. సీట్లు తక్కువగా ఉండటం, అభ్యర్థులు ఎక్కువగా ఉండటమే అందుకు కారణం. దక్షిణాదిలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళలో వైద్య కళాశాలలు పెరిగాయే తప్ప విద్యార్థులకు లభించే సీట్లు మాత్రం పెరగలేదు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 706 మెడికల్ కాలేజీలు ఉండగా వాటిలో 1,08,940 సీట్లున్నాయి. ఉత్తరాదిలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నదే తప్ప కళాశాలల సంఖ్య పెరగడం లేదు. దక్షిణాదిలో 43,525 సీట్లు ఉండగా, దేశంలోని మిగతా రాష్ట్రాల్లో 65,415 సీట్లున్నాయి. దక్షిణాదిలో భారీగా కళాశాలలు, సీట్లు ఉన్నప్పటికీ విద్యార్థులకు ఆస్థాయిలో మాత్రం ప్రవేశాలు దక్కడం లేదు. టాప్-100 జాబితాలో దక్షిణాది, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వస్తున్నది.

**నిబంధనలు పాటించక పోవటం**

నీట్ పరీక్షల నిర్వహణలో నిబంధనలు పాటించని విషయం థర్డ్ పార్టీ జరిపిన పరిశీలనలో వెల్లడైంది. దాదాపు నాలుగు వేల కేంద్రాల్లో మే 5న నీట్ పరీక్ష జరగగా 399 కేంద్రాలను థర్డ్ పార్టీ పరిశీలకులు సందర్శించి పరీక్షా కేంద్రాల్లో లోపాలు, నిర్లక్ష్యాన్ని స్పష్టంగా పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం పరీక్ష జరిగే గదిలో రెండు సీసీ కెమెరాలు ఉండాలి. ఇందుకు సంబంధించిన లైవ్ ఫీడ్ నేరుగా ఢిల్లీలోని ఎన్‌టీఏ కేంద్ర కార్యాలయంలోని సెంట్రల్ కంట్రోల్ రూమ్‌లో పర్యవేక్షించాలి. కానీ, 399 పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తే 186 కేంద్రాలలో(46 శాతం) సీసీకెమెరాలు లేవు. ప్రశ్నాపత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లకు అభ్యర్థులకు పంపిణీ చేసే వరకు సెక్యూరిటీ గార్డు ఉండాలి. కానీ, 68 కేంద్రాల్లో(16 శాతం) స్ట్రాంగ్ రూమ్‌లకు సెక్యూరిటీ గార్డు లేరు. 83 కేంద్రాల్లో విధులకు రావాల్సిన సిబ్బంది, హాజరైన సిబ్బంది వేర్వేరుగా ఉన్నారు.

**నీరుగారుతున్న లక్ష్యం**

దేశవ్యాప్తంగా వివిధ వైద్య కళాశాలల ప్రవేశాలకు నిర్వహించే పరీక్షలన్నిటినీ ఒకే గొడుగు కిందకు తెస్తూ కేంద్రం 2017లో నీట్ పరీక్షను ప్రవేశపెట్టింది. రాష్ట్రాల ఆధ్వర్యంలో జరిగే ప్రవేశాలను కేంద్రం జాతీయ పరీక్ష పేరిట తన గుప్పిట్లోకి తీసుకున్నది. వికేంద్రీకృత పద్ధతిలో ఉండే లొసుగుల తొలగింపు, పకడ్బందీ నిర్వహణ అనే బృహత్తరమైన లక్ష్యంతో ఏర్పాటైన నీట్ లక్ష్యం నీరుగారుతున్నది. ఇప్పటికే తమిళనాడు వంటి రాష్ట్రాలు నీట్ పరీక్షను వ్యతిరేకిస్తున్నాయి.

**ప్రభుత్వ చర్యలు :**

విద్యార్థులు, మేధావుల నుంచీ వత్తిడి రావడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. నీట్ అవకతవకలపై సిబిఐ దర్యాప్తుకు ఆదేశించింది.

**ఎన్ టి ఎ ప్రక్షాళనకు కమిటి**

ఇస్రో మాజీ చైర్మన్ కె.రాధాకృష్ణన్ అధ్యక్షతన 7గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇటీవల నీట్, నెట్ పరీక్షలలో అవకతవకలతో పాటు పరిక్షలను నిర్వహించే ఎన్‌టిఏను సంస్కరించేందుకు ఈ కమిటీ సూచనలు చేస్తుంది. ఈ క్రింది అంశాలపై కమిటీ నివేదిక ఇస్తుంది.

- పరీక్ష నిర్వహణలో వివిధ స్థాయిల్లో చేయాల్సిన సంస్కరణలు, లీకవ్వడానికి ఆస్కారం ఉన్న మార్గాలు, అవి ఎలా నివారించాలో సూచనలు
- స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ పరిశీలన, తీసుకోవాల్సిన చర్యలు.
- అమలులో ఉన్న భద్రతా చర్యలను సమీక్షించి మెరుగుపరచుటకు సూచనలు.
- పేపర్ సెట్టింగ్ విధానం - పరిశీలన - సూచనలు
- ఎన్‌టిఎ ను మరింత సమర్ధవంతముగా చేయుటకు సూచనలు.
- ఫిర్యాదులపరిష్కార యంత్రాగాన్ని పటిష్టం చేయడం.

**ఎన్‌టిఎ అధిపతిను ఆ పదవి నుండి తప్పించింది.**

అసమర్ధ నిర్వహణకుగాను ఎన్‌టిఎ అధిపతి సుబీర్ కుమార్ సింగ్‌ను ఆ పదవి నుండి తప్పించింది. 1500 మంది విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలపడంలో సింగ్ కీలక పాత్ర వహించారు.

**పబ్లిక్ ఎగ్జామినేషన్స్**
**(ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) చట్టం-2024**

నీట్, యూజీసీ నెట్ పేపర్ లీకులపై దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వెల్లువెత్తిన నేపథ్యంలో, పరీక్షల్లో అక్రమాల కట్టడికి ఉద్దేశించిన చట్టాన్ని కేంద్రప్రభుత్వం నోటిఫై చేసింది. ప్రభుత్వ పరీక్షల (అక్రమాల నిరోధక) చట్టం-2024కి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నాలుగు నెలల కిందటే ఆమోదముద్ర వేయగా, కేంద్రం తాజాగా చట్ట నిబంధనలను నోటిఫై చేసింది. ఈ నెల 21 నుంచే ఈ చట్టం అమల్లోకి రానున్నది. దీని ప్రకారం పోటీ పరీక్షల్లో అక్రమాలు పాల్పడితే గరిష్ఠంగా పదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. అలాగే రూ.కోటి వరకు జరిమానా విధించే అవకాశం ఉన్నది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) బిల్లు-2024ను లోక్‌సభ ఫిబ్రవరి 6న ఆమోదించగా, 9న రాజ్యసభ ఆమోదించింది. అదే నెల 12న రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. యూపీఎస్సీ, స్టాఫ్ సెలెక్షన్ కమిషన్, రైల్వేస్, బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్స్, ఎన్టీఏ నిర్వహించే పరీక్షల్లో అక్రమాలను నిరోధించేందుకు ఈ చట్టాన్ని తీసుకొచ్చారు.

**తీసుకోవాల్సిన చర్యలు :**

- పరీక్షల పటిష్ట నిర్వహణకు అన్ని స్థాయిలలో చర్యలు తీసుకోవాలి.
- సాధ్యమైనంతవరకు పరీక్షలు ఆన్‌లైన్‌లో నిర్వహించాలి.
- నార్మలైజేషన్ విధానాన్ని శాస్త్రీయంగా అమలు చేయాలి.
- లీకేజీకి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- చట్టాల అమలు పటిష్టంగా ఉండాలి.
- విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నందున సమాఖ్య స్ఫూర్తిని పాటిస్తూ రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలి.

**విద్యావ్యవస్థను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసినపుడే పరీక్షలు సజావుగా జరిగి ప్రతిభా వంతులకు సీట్లు వస్తాయి. ప్రతిభ గల, సమర్ధ వ్యక్తులు మాత్రమే దేశ అభివృద్ధికి పాటుపడతారు. అందుకు మార్గం కల్పించేలా తల్లిదండ్రులు విద్యావేత్తలు ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలి.**



**- డా॥ వి. సతీష్**

# టి.ఎస్.గ్రూప్-1 ప్రిలిమినరీ 9-6-2024
# జనరల్ స్టడీస్

(గత వారం తరువాయి...)

**22. ఈ క్రింది వ్యాఖ్యలను పరిగణించండి :**
ఎ. ఓటుహక్కు వినియోగం ఒకరకమైన భావ ప్రకటన అని భారత సుప్రీం కోర్టు గుర్తించింది.
బి. ఎన్నికలలో పోటీ చేసే వ్యక్తుల పూర్వాపరాలు తెలుసుకునే హక్కు ఓటర్లకు ఇవ్వబడింది.
పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనవి?
1. బి మాత్రమే నిజం 2. ఎ మాత్రమే నిజం
3. ఎ మరియు బి రెండూ నిజం కావు
4. ఎ మరియు బి రెండూ నిజం

**23. త్రాగునీటి ప్రమాణము (బిఐఎస్ 10500: 2012) మరియు ఆమోదయోగ్యమైన అవధులకు సంబంధించిన క్రింది వాటిని జతపరుచుము**

| లోహం | ఆమోదయోగ్యమైన అవధి |
|---|---|
| ఎ. ఫెర్రస్ | 1. 5.0 |
| బి. మాంగనీస్ | 2. 0.3 |
| సి. కాపర్ | 3. 0.05 |
| డి. జింక్ | 4. 0.1 |

సరైన సమాధానం ఎంచుకొనుము :
1. ఎ-2, బి-4, సి-3, డి-1
2. ఎ-2, బి-3, సి-1, డి-4
3. ఎ-4, బి-3, సి-1, డి-2
4. ఎ-1, బి-4, సి-2, డి-3

**24. కాంతి రసాయన స్మాగ్ ఏర్పడు అంచెలను సరియైన క్రమంలో అమర్చండి :**
ఎ. $NO_X$ మరియు VOC ల ఉద్గారము
బి. $NO_X$ మరియు VOC ల మధ్య చర్యవల్ల ఓజోన్ ఏర్పడుట.
సి. ఓజోన్ మిగతా కలుషితాలతో చర్యనొంది $NO_2$ మరియు $O_2$లను ఏర్పర్చుట.
డి. $NO_2$ మరియు హైడ్రోకార్బన్‌ల మధ్య చర్య వల్ల Peroxy Acyl Nitrate (PAN) ఏర్పడుట.
సరైన క్రమాన్ని ఎంచుకొనుము :
1. ఎ,సి,బి,డి 2. ఎ,డి,సి,బి
3. ఎ,డి,బి,సి 4. ఎ,బి,సి,డి

**25. ధ్రువ సుడిగుండం విచ్ఛిన్నము ఓజోన్ పొర స్థిరీకరణకు దోహదం చేస్తుంది ఎందుకంటే**
1. ఓజోన్‌ను నాశనం చేసే క్లోరిన్ రూపాలను విక్షేపణం చేస్తాయి.
2. ఓజోన్‌ను తగ్గించు రసాయనాలను పోగు చేస్తాయి.
3. స్ట్రాటోస్పియర్ లోనికి అదనపు క్లోరిన్‌ను విడుదల చేయడాన్ని ప్రేరేపిస్తుంది.
4. ఓజోన్ తగ్గించు చర్యల వేగాలను పెంచుతాయి.

**26. గ్రీన్‌హౌస్ వాయువులకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి సరైనవి?**
ఎ. గ్రీన్ హౌస్ వాయువులు భూమి నుండి వెలువడు అధిక తరంగదైర్ఘ్యం గల వికిరణాన్ని శోషణం చేసుకుంటాయి.
బి. భూమి ఉపరితలం మరియు వాతావరణం వేడి కావడానికి కారణం గ్రీన్ హౌస్ ఫలితము.
సి. గ్రీన్ హౌస్ ప్రభావము వల్ల ఎల్‌నినో ప్రభావము కలుగును.
డి. క్యూటో ప్రోటోకాల్ ప్రకారము ప్రత్యక్ష గ్రీన్‌హౌస్ వాయువులు $CO_2$, $CH_4$.
సరైన సమాధానం :
1. బి మరియు సి మాత్రమే
2. ఎ మరియు బి మాత్రమే
3. ఎ,బి మరియు సి మాత్రమే
4. ఎ,సి మరియు డి మాత్రమే


**27.సాధారణంగా ఉపయోగించు ఔషధాలు మరియు వాటి మొక్కల మూలం లను జతపరుచుము :**

| ఔషధము | మొక్క మూలం |
|---|---|
| ఎ. పెన్సిలిన్ | 1. వెల్వెట్ బీన్ |
| బి. ఎల్-డోపా | 2. పసుపుపచ్చని సింకోనా |
| సి. క్వినైన్ | 3. పెనిసిలియం ఫంజై |
| డి. టాక్సోల్ | 4. పసిఫిక్ యూ |

సరైన సమాధానం ఎంచుకొనుము :
1. ఎ-4, బి-3, సి-1, డి-2
2. ఎ-3, బి-4, సి-1, డి-2
3. ఎ-3, బి-1, సి-2, డి-4
4. ఎ-1, బి-2, సి-3, డి-4

**28. వాతావరణ మార్పు ప్రభావానికి సంబంధించి సరైన వ్యాఖ్యల సమితిని ఎన్నుకోండి :**
1. గ్లోబల్ ఉష్ణోగ్రత తగ్గడం, సముద్రమంచు పెరగడం, ఉష్ణమండల అడవులు విస్తరణ కావడం
2. సముద్రమట్టం పెరగడం, ఎక్కువ తీవ్రమైన హరికేన్‌లు, జాతుల వలస
3. వ్యవసాయ ఉత్పత్తి తగ్గడం, పునరుత్పాదక శక్తివనరులు తగ్గడం, ధ్రువపు ఎలుగుబంటి జనాభా పెరగడం
4. సముద్రపు ఆమ్లత్వం తగ్గడం, కార్బన్‌డైఆక్సైడ్ ఉద్గారం తగ్గడం, హిమనీనద ద్రవ్యరాశి పెరగడం

**29. క్రింది BIMSTEC సెక్రెటరీస్ జనరల్‌లను కాలానుగత శ్రేణిలో అమర్చుము**
ఎ. సుమిత్ నకందల బి. ఇంద్ర మణి పాండే
సి. టెన్‌జిన్ లెక్‌ఫెల్‌డి. యం. శహీదుల్ ఇస్లాం
సరైన క్రమాన్ని ఎంచుకొనుము :




1. సి,బి,ఎ,డి 2. ఎ,డి,సి,బి
3. డి,ఎ,బి,సి 4. ఎ,బి,సి,డి

**30. ఐక్యరాజ్య సమితికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి సరైనవి?**
ఎ. ఐక్యరాజ్యసమితిలో ఆరు ముఖ్య అంగాలు కలవు.
బి. సర్వప్రతినిధి సభ మొత్తం సభ్యదేశాల ప్రతినిధులను కలిగి, ప్రతి ఒక్కరికి సమాన ఓటు విలువ కలిగి ఉంటుంది.
సి. ఐక్యరాజ్యసమితి అంగమైన అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) దేశాల మధ్య వివాదాలను పరిష్కరిస్తుంది.
డి. ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సాంఘిక మండలి ముఖ్యమైన ప్రపంచ ఆర్థిక, సాంఘిక అంశాలపై చర్చలను సౌలభ్యపరచి విధాన సూచనలు చేస్తుంది.
సరైన సమాధానం ఎంచుకొనుము
1. సి మరియు డి మాత్రమే
2. ఎ మరియు బి మాత్రమే
3. ఎ,బి మరియు సి మాత్రమే
4. ఎ,బి మరియు డి మాత్రమే

**31. 1955, బాండుంగ్ సమావేశం కింది వాటిలో దేనికి ప్రతీతి?**
1. అలీన ఉద్యమం (నామ్)కు సన్నాహకం
2. భారతచైనాల మధ్య పంచశీల ఒప్పందం
3. నూతన అంతర్జాతీయ ఆర్థిక క్రమం (నియో) ఏర్పాటుకై ప్రకటన
4. ఆసియాన్ (ఎయస్ఇఏఎన్) స్థాపన

**32. బ్రెట్టన్ ఉడ్స్ కాన్ఫరెన్స్‌కు సంబంధించి కింది అంశాలను గ్రహించుము.**
ఎ. ఈ కాన్ఫరెన్స్ 1944లో అమెరికాలోని న్యూ హ్యాంప్ షైర్‌లో యుద్ధానంతర అంతర్జాతీయ ఆర్థిక క్రమం (ఎకనామిక్ ఆర్డర్)ను చర్చించడానికి జరిగింది.
బి. ఈ కాన్ఫరెన్స్ అంతర్జాతీయ ద్రవ్యనిధి మరియు ప్రపంచ బ్యాంక్ ఏర్పాటుకు దారి తీసింది.
పైన ఇవ్వబడిన వ్యాఖ్యలలో ఏది /ఏవి ఒప్పు?
1. బి మాత్రమే 2. ఏ మాత్రమే
3. ఎ మరియు బి రెండూ కావు 4. ఎ మరియు బి

**33. బెల్ట్ & రోడ్ ఇనిషియేటివ్ కు సంబంధించి క్రింది వ్యాఖ్యలను గ్రహించుము**
ఎ. ఇది 2013లో చైనాచే రూపొందించబడిన ప్రారంభించబడిన ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల ప్రాజెక్టు
బి. ఆసియా, ఆఫ్రికా మరియు యూరప్‌ల మధ్య భూ-సముద్ర మార్గాలను ఏర్పరచటం ద్వారా చైనా తన సాఫ్ట్ పవర్‌ను బలీయం చేయడానికి ఉద్దేశించబడినది.
పైన ఇవ్వబడిన వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు?
1. బి మాత్రమే ఒప్పు 2. ఎ మాత్రమే ఒప్పు
3. ఎ మరియు బి రెండూ ఒప్పు కావు
4. ఎ మరియు బి రెండూ ఒప్పు.

**34. జెనొసైడ్ కన్వెన్షన్‌గా పిలువబడే జాతి విధ్వంసం నేరం యొక్క విచారణ మరియు శిక్ష, 1948 పరిధి కలిగిన సంస్థ కింది వాటిలో ఏది?**
1. శాశ్వత మధ్యవర్తిత్వ న్యాయస్థానం (పిసిఏ)
2. అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె)
3. ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ (యుఎన్‌జిఏ)
4. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి)

**35. స్వధార్ గృహ పథకమునకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి నిజమైనవి?**
ఎ. గిరిజన మహిళలకు సంబంధించిన పథకము
బి. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను సమగూర్చును.
సి. మహిళలకు గృహములను నిర్మించును.
డి. మహిళలకు న్యాయ సహాయము మరియు మార్గదర్శకత్వము కల్పించును.
సరైన సమాధానము ఎంచుకొనుము
1. బి, సి మాత్రమే 2. ఎ, బి మాత్రమే
3. బి , డి మాత్రమే 4. ఎ,బి,డి మాత్రమే

**36. క్రింది వాటిలో ఏ పథకము/పథకాలు, అంశం/అంశాలు ప్రత్యేకించి షెడ్యూలు తెగల సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం ఉద్దేశించబడినవి?**
ఎ. ప్రధానమంత్రి ఆది ఆదర్శ్ గ్రామ యోజన
బి. రాజ్యాంగ ప్రకరణ 275(1) ప్రకారం ఇచ్చే నిధులు
సి. ప్రధానమంత్రి జనజాతీయ వికాస్ మిషన్
డి. అటల్ వయో అభ్యుదయ యోజన
సరైన సమాధానం ఎంచుకొనుము :
1. ఎ,బి మరియు సి మాత్రమే 2. ఎ మాత్రమే
3. బి,సి మరియు డి మాత్రమే 4. డి మాత్రమే

**37. భారతదేశ క్యాబినెట్ సచివాలయము మూడు విభాగాలుగా వ్యవస్థీకరింపబడినది. క్రింది వానిలో ఏ విభాగము అందులో ఒక భాగము.**
1. సామాజిక విధాన విభాగము
2. సైనిక విభాగము
3. వ్యవసాయ విధాన విభాగము
4. విత్త విధాన విభాగము.

**38. భారత స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన ఈ క్రింది జిల్లా పరిపాలనా నమూనాలలో ఏవి నిజం?**
ఎ. మొదటి నమూనా నియంత్రణ, అభివృద్ధి విధుల మధ్య వేర్పాటును ఉద్ఘాటిస్తుంది.
బి. రెండవ నమూనా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, నియంత్రణ మరియు అభివృద్ధి విధుల మధ్య సమ్మిళితాన్ని నిర్దేశిస్తుంది.
సి. మూడో నమూనా జిల్లా స్థాయిలో నియంత్రణ మరియు అభివృద్ధి విధుల ఏకీకరణ, క్రింది స్థాయిలో వికేంద్రీకరణను సర్కారియా కమిషన్ సిఫార్సు చేస్తుంది.
సరైన సమాధానం ఎంచుకొనుము :
1. ఎ మరియు సి మాత్రమే
2. ఎ మరియు బి మాత్రమే 3. బి ,సి మాత్రమే
4. ఎ,బి మరియు సి

**39. ఉన్నత సామర్థ్యం గల పౌర మాడ్యూల్స్‌లో ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహం (పిఎల్ఐ) పథకంనకు సంబంధించి క్రింది వాటిని పరిగణించండి.**
ఎ. ఈ పథకం విద్యుత్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం అమలు చేస్తున్నది.
బి. సౌర విద్యుత్తు ఉత్పత్తిలో స్థానిక వనరుల వినియోగానికి అవసరమయ్యే ఆవరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం దీని ఉద్దేశ్యం.
పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనవి?
1. బి మాత్రమే 2. ఎ మాత్రమే
3. ఎ ,బి రెండూ కావు 4. ఎ , బి రెండూ

**40.ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 2016-2020కి సంబంధించి దిగువ వాటిలో ఏది/ఏవి నిజమైనవి?**
ఎ. ఇది నైపుణ్యాభివృద్ధి శిక్షణను ఉచితంగా అందించి ధృవీకరించే గ్రాంటు ఆధారిత పథకం.
బి. దీనిలో కేంద్ర ప్రాయోజిత, కేంద్ర నిర్వహణ మరియు రాష్ట్ర ప్రాయోజిత రాష్ట్ర నిర్వహణ అనే రెండు భాగాలు ఉండినాయి.
సి. ఇది పాఠశాల, కళాశాల చదువులను మధ్యంతరంగా నిలిపివేయబడిన వారికి మరియు నిరుద్యోగులకు ఇది నైపుణ్యత అభివృద్ధి శిక్షణలను అందించింది.
డి. ఇది నైపుణ్యతలపై ఒక రిజిష్టరీని రూపొందించే ప్రక్రియను ప్రారంభించినది.
సరైన సమాధానం ఎంచుకొనుము
1. ఎ,బి , డి మాత్రమే 2. ఎ,బి , సి మాత్రమే
3. ఎ,బి,సి మరియు డి 4. ఎ,సి,డి మాత్రమే

**41. క్రింది ఏ రంగాలలో పౌర సమాజ సంస్థలు సుపరిపాలనకు దోహదమవుతాయి?**
ఎ. ప్రజా వ్యవహారాలలో పాలుపంచుకోవటానికి జన సమీకరణ చేయడం
బి. విభిన్న (క్రాస్-కటింగ్) వ్యాపార వర్గాలను ప్రోత్సహించడం
సి. పాలనలో పారదర్శకతను మెరుగుపరచడం
డి. వ్యక్తిగత లాభాలకై పోటీతత్వాన్ని ప్రోత్సహించడం
సరైన సమాధానం ఎంచుకొనుము
1. ఎ మరియు బి మాత్రమే
2. బి మరియు డి మాత్రమే 3.బి,సి,డి మాత్రమే
4. ఎ మరియు సి మాత్రమే

**జవాబులు :**
22)4, 23)1, 24)3, 25)1, 26)2, 27)3, 28)2, 29)2, 30)4 31)4, 32)4, 33)4, 34)4, 35)3, 36)1, 37)2, 38)4, 39)1, 40)2, 41)4

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

(గత వారం తరువాయి...)

**4. ప్రపంచ వర్తక సంస్థ (డబ్ల్యు.టి.ఓ.) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?**
ఎ. వాషింగ్టన్ డిసి బి. జెనీవా
సి. న్యూయార్క్ డి. లండన్
జవాబు : బి

**5. ప్రపంచ వర్తక సంస్థలో సభ్యదేశాలు ఎన్ని ఉన్నాయి?**
ఎ. 160 బి. 165 సి. 190 డి. 195
జవాబు : సి

**6. ప్రపంచ వాణిజ్య సంస్థ స్థాపన జరిగిన సంవత్సరం?**
ఎ. 1947 బి. 1995
సి. 1998 డి. 2001
జవాబు : బి

**7. 10 సంవత్సరాల ప్రతిష్టంభన తర్వాత యూరోపియన్ యూనియన్ ఆహారభద్రతకు సంబంధించి ఏ అంశంపై డబ్ల్యు.టి.ఓ లో భారతదేశంతో చర్చలు జరపడానికి సిద్ధంగా ఉంది?**
ఎ. వ్యాపారానికి సంబంధించి నాన్-టారిఫ్ అడ్డంకులు
బి.వాతావరణ కాలుష్యానికి సంబంధించిన అంశాలు
సి. పబ్లిక్ స్టాక్ హోల్డింగ్ నిబంధనలకు సంబంధించిన అంశాలు
డి. వ్యాపారానికి సంబంధించిన టారిఫ్ ఆటంకాలకు చెందిన అంశాలు జవాబు : సి

**8. డబ్ల్యుటిఓ యొక్క లక్ష్యం క్రింది వానిలో ఏది?**
1. అంతర్జాతీయ వాణిజ్యాన్ని సరళీకరించడం
2. టారిఫ్ మరియు నాన్-టారిఫ్ ప్రతిబంధకాలను తొలగించడం
3. సభ్యదేశాల్లో జీవన ప్రమాణాలను పెంచి వనరులను అభిలషణీయంగా వాడడం
4. పైవన్నీ జవాబు : డి

**9. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యుటిఓ)కి సంబంధించి క్రింద వాటిలో ఏది సరైనది కాదు?**
1. చెల్లింపుల సంక్షోభాన్ని మెరుగుపరచడం డబ్లుటిఓ ముఖ్య లక్ష్యం
2. వాణిజ్య విధాన సమీక్ష డబ్ల్యుటిఓలో ఒక ముఖ్యమైన భాగం
3. డబ్ల్యుటిఓ యొక్క అత్యున్నత నిర్ణయాధికార సంస్థ జనరల్ కౌన్సిల్
4. అభివృద్ధి చెందిన దేశాల నుండి అభివృద్ధి చెందుతున్న దేశాలకు సంపద బదిలీ
ఎ. 1,2,3 మాత్రమే బి. 1 మరియు 3 మాత్రమే
సి. 3,4 మాత్రమే డి. 1,2,3,4 సరైనవి కావు
జవాబు : బి

**10. వాణిజ్యం మరియు సుంకాలపై ఒప్పందం ఎక్కడ సంతకం చేయబడింది?**
ఎ. జెనీవా బి. న్యూయార్క్
సి. సింగపూర్ డి. టోక్యో
జవాబు : ఎ

**11. 30 అక్టోబరు 1947న ఎన్ని దేశాలు జిఎటిటి ఒప్పందంపై సంతకం చేసాయి?**
ఎ. 22 బి. 23 సి. 24 డి. 33
జవాబు : బి

**12. డబ్ల్యుటిఓ బడ్జెట్ 2020కి వారి సహకారం యొక్క ఆరోహణ క్రమంలో ఈ క్రింది దేశాలను అమర్చండి.**
ఎ. జపాన్ బి. జర్మనీ
సి. చైనా డి. యునైటెడ్ కింగ్‌డమ్
ఇ. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
1. బి,ఇ,డి,ఎ మరియు సి 2. ఎ,బి,సి,ఇ మరియు డి
3. డి,ఎ,బి,సి మరియు ఇ 4. ఎ,సి,బి,ఇ మరియు డి
జవాబు : 3
వివరణ : డబ్ల్యుటిఓ 2020 బడ్జెట్‌కు సంబంధించి వివిధ దేశాలు సహకారం అందిస్తున్నాయి. వాటి సహకారం యొక్క ఆరోహణ క్రమంలో
1. యునైటెడ్ కింగ్‌డమ్-3.7%
2. జపాన్ - 3.9%
3. జర్మనీ - 7.1%
4. చైనా - 10.3%
5. అమెరికా - 11.6%

**13. ఈ క్రింది వానిలో ఏ దేశాలకు డబ్ల్యుటిఓలో సభ్యత్వం లేదు?**
ఎ. తైవాన్ బి. ఇరాన్
సి. చైనా డి. రష్యా
జవాబు : బి

**14. డబ్ల్యుటిఓ క్రింది ఈ దిగువ పేర్కొన్న అంశాల నుండి వాణిజ్య విధాన ఫ్రేమ్‌వర్క్ సూత్రాలను గుర్తించండి?**
ఎ. వివక్షరహితం మరియు పారదర్శకత
బి. భద్రతా విలువలు
సి. పరస్పరం అమలు చేయదగిన కట్టుబాట్లు
డి. ప్రయోజనకరమైన మరియు స్థితిస్థాపకంగా దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :
1. ఎ,సి మరియు డి 2. బి,సి మరియు డి
3. డి మాత్రమే 4. ఎ,బి మరియు సి
జవాబు : 4




**సార్క్ ప్రస్తుత సెక్రటరీ జనరల్ ఎవరు..?**

**15. క్రింది వానిలో ఏ సంస్థ ప్రపంచ బ్యాంక్ సంఘంలో భాగం కాదు?**
ఎ. డబ్ల్యుటిఓ బి. ఐబిఆర్‌డి
సి. ఐడిఏ డి. ఐఎఫ్‌సి
జవాబు : డబ్ల్యుటిఓ

**16. ఈ క్రింది స్టేట్‌మెంట్‌లలో ఏది సరైనది కాదు?**
ఎ. ఐబిఆర్‌డిని ప్రపంచ బ్యాంకు అని కూడా అంటారు.
బి. ఐఎమ్‌ఎఫ్ మరియు ఐబిఆర్‌డిల ప్రధాన కార్యాలయాలు వాషింగ్టన్ డిసిలో ఉన్నాయి.
సి. ఐఎమ్‌ఎఫ్ మరియు ఐబిఆర్‌డిలను బ్రెట్టన్ వుడ్స్ కవలలు అంటారు.
డి. ఐఎమ్‌ఎఫ్‌లో భారతదేశం ఓటు వాటా 12.8%
జవాబు : డి

**17. మేథో సంపత్తి హక్కుల వాణిజ్య అంశాల (ట్రిప్స్‌కు) సంబంధించిన ఒప్పందం ఈ క్రింది సంస్థ ద్వారా నిర్వహించబడుతుంది.**
ఎ. ఐక్యరాజ్యసమితి (యుఎన్ఓ) బి. ఐబిఆర్‌డి
సి. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ)
డి. యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ & డెవలప్‌మెంట్ (యుఎన్‌సిటిఏడి)
జవాబు : సి

**18. ఐఎమ్‌ఎఫ్ స్థాపనకు దారితీసిన 44 దేశాల ప్రతినిధులు బ్రెట్టన్ వుడ్స్ ఒప్పందంపై ఏ సంవత్సరంలో సంతకం చేసారు?**
ఎ. జులై 22, 1944 బి. జులై 26, 1954
సి. జులై 24, 1944 డి. ఆగష్టు 28, 1954
జవాబు : ఎ

**19. యస్‌డిఆర్ విలువను నిర్ణయించడంలో అత్యధిక వెయిటేజీని కలిగి ఉన్న కరెన్సీ**
ఎ. యెన్ బి. యుఎస్ డాలర్
సి. యూరో డి. పౌండ్
జవాబు : బి

**20. ఐఎమ్‌ఎఫ్ ఏ సంవత్సరం నుండి పనిచేయడం ప్రారంభించింది?**
ఎ. మార్చి 1, 1944 బి. మార్చి 1, 1945
సి. మార్చి 1, 1947 డి. మార్చి, 5, 1944
జవాబు : సి

**21. ఈ క్రింది అంశాలను జతపరుచుము :**

| సంస్థ | ప్రధాన కార్యాలయం |
|---|---|
| ఎ. వినియోగదారులఅంతర్జాతీయ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్ | 1. వాషింగ్టన్ డి.సి. |
| బి. ప్రపంచ వాణిజ్య సంస్థ | 2. పారిస్ |
| సి. ఇంటర్నేషనల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ | 3. జెనీవా |
| డి. ప్రపంచ బ్యాంకు | 4. లండన్ |

సరైన సమాధానాన్ని గుర్తించుము
1. ఎ-4, బి-3, సి-2, డి-1
2. ఎ-1, బి-4, సి-2, డి-3
3. ఎ-1, బి-2, సి-4, డి-3
4. ఎ-2, బి-1, సి-4, డి-3
జవాబు : 1

**22. ఏ సమావేశం, అంతర్జాతీయ ద్రవ్యనిధి స్థాపనకు దారితీసింది?**
ఎ. ఉరుగ్వే రౌండ్ సమావేశం బి. కెన్నెడీ రౌండ్
సి. టోక్యో రౌండ్ డి. బ్రెట్టన్ వుడ్స్ కాన్ఫరెన్స్
జవాబు : డి

**23. ప్రపంచబ్యాంకు డేటా ప్రకారం 2021 చివరినాటికి భారతదేశ జనాభా**
ఎ. 1.42 బిలియన్లు బి. 1.29 బిలియన్లు
సి. 1.39 బిలియన్లు డి. 1.52 బిలియన్లు
జవాబు : సి

**23. ఈ క్రింది వాటిలో ఏ సంస్థ ప్రపంచ బ్యాంకు గ్రూపులో భాగం కాదు?**
ఎ. ది బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్
బి. ఐబిఆర్‌డి
సి. బహుపాక్షిక పెట్టుబడి గ్యారెంటీ ఏజెన్సీ
డి. అంతర్జాతీయ అభివృద్ధి సంఘం
జవాబు : ఎ
వివరణ : ప్రపంచ బ్యాంక్ గ్రూప్ అనేది అభివృద్ధి చెందుతున్న దేశాలకు రుణాలను అందించే ఐదు అంతర్జాతీయ సంస్థల సమూహం. అవి కింది విధంగా ఉన్నాయి.
1. ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీకన్‌స్ట్రక్షన్ & డెవలప్‌మెంట్ (ఐబిఆర్‌డి)
2. ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ (ఐడిఎ)
3. ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పోరేషన్ (ఐఎఫ్‌సి)
4. మల్టీ లాటరల్ ఇన్వెస్ట్‌మెంట్ గ్యారెంటీ ఏజెన్సీ (ఎమ్ఐజిఏ)
5. ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ సెటిల్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ డిస్ప్యూట్స్ (ఐసిఎస్ఐడి)


**24. సార్క్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?**
ఎ. జకార్తా బి. ఖాట్మండు
సి. మనీలా డి. ఢాకా
జవాబు : బి

**25. సార్క్ గురించి ఏ ప్రకటన వాస్తవం కాదు?**
ఎ. సార్క్ ప్రస్తుతం 8మంది సభ్యులు ఉన్నారు.
బి. సార్క్ మొదటి సమావేశం ఢాకాలో జరిగింది.
సి. దక్షిణాసియాలోని సభ్యుల మధ్య పరస్పర సహకారాన్ని పెంపొందించడం సార్క్ లక్ష్యం.
డి. ఇది 1964లో బంగ్లాదేశ్‌లో స్థాపించబడినది.
జవాబు : డి

- దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం: (సౌత్ ఏషియన్ అసోసియేషన్ ఫర్ రీజనల్ కో-ఆపరేషన్ - సార్క్)
- 1985లో బంగ్లాదేశ్‌లోని ఢాకాలో సార్క్ స్థాపించబడినది.
- సార్క్ ప్రధాన కార్యాలయం ఖాట్మండ్ (నేపాల్)
- సార్క్ సభ్యదేశాలు 8. అవి భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, మాల్దీవులు, భూటాన్, పాకిస్థాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్
- దక్షిణాసియాలో ప్రాంతీయ సమైక్యత, శాంతి, స్థిరత్వం మరియు ఆర్థిక వృద్ధిని సులభతరం చేయటం సార్క్ లక్ష్యం.
- టర్కీ మరియు రష్యాలు సార్క్‌లో భవిష్యత్ సభ్య దేశాలు. అలాగే సార్క్‌లో 8 సభ్యదేశాలు మరియు తొమ్మిది పరిశీలక దేశాలు ఉన్నాయి.
- సార్క్ అబ్జర్వర్ స్టేట్స్ వివరాలు : 1) ఆస్ట్రేలియా (2) చైనా (3) ఐరోపా సంఘం (4) జపాన్ (5) ఇరాన్ (6) మారిషస్ (7) సంయుక్త రాష్ట్రాలు (8) మయన్మార్ (9) రిపబ్లిక్ ఆఫ్ కొరియా.
- బంగ్లాదేశ్‌కు చెందిన గోలం సర్వర్ సార్క్ యొక్క ప్రస్తుత సెక్రటరీ జనరల్. ఇతను మార్చి 4, 2023 నుండి బాధ్యతలు చేపట్టారు.
- సార్క్ అంటే సౌత్ ఏషియన్ అసోసియేషన్ ఫర్ రీజనల్ కో ఆపరేషన్. ఇది ప్రాంతీయ ఇంటర్ గవర్నమెంట్ సంస్థ. (దీనిలోని సభ్యదేశాలను **ఎమ్‌బిబిఏయన్-పెయిన్** అనే పదంతో సులభంగా గుర్తుంచు కోవచ్చు.)

| | |
|---|---|
| **ఎమ్-మాల్దీవులు** | **బి - భూటాన్** |
| **బి-బంగ్లాదేశ్** | **యస్-శ్రీలంక** |
| **పి-పాకిస్తాన్** | **ఎ-ఆఫ్ఘనిస్తాన్** |
| **ఐ-ఇండియా** | **ఎన్-నేపాల్** |

- సార్క్ సభ్యదేశాల అధిపతులు ప్రతి సంవత్సరం సమావేశమవడానికి నిర్ణయించారు. ఈ విధంగా మొదటి శిఖరాగ్ర సమావేశం బంగ్లాదేశ్‌లోని ఢాకాలో డిసెంబర్ 7-8, 1985లో జరిగింది. సార్క్ సెక్రటేరియట్‌ను ఏర్పాటుచేయడం, తీవ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమరవాణా సమస్యలపై అధ్యయన బృందాలను స్థాపించడం, ప్రాంతీయ స్థాయిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం మొదలైన నిర్ణయాలను చేసారు.
- రెండవ శిఖరాగ్ర సమావేశం 1986లో భారత్‌లోని బెంగుళూరులో జరిగింది.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# TSPSC Group-I Group-II Exams

# తెలంగాణా జాగ్రఫీ

తెలంగాణ జనాభా

❍ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు 2014, జూన్ -02
❍ తెలంగాణ రాష్ట్ర వైశాల్యం : 1,12,077 చ.కి.మీ.
❍మానవ వనరులను జనాభా అని కూడా పిలుస్తారు.
❍జనాభా అనేది వ్యక్తుల పూర్తి సమూహం
❍జనాభా లక్షణాల గురించి అధ్యయనం చేసే శాస్త్రం డెమోగ్రఫి
❍2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్ర జనాభా : 3,50,03,674
❍తెలంగాణ పురుష జనాభా : 1,78,11,633 (50.31%)
❍తెలంగాణ స్త్రీ జనాభా : 1,73,92,041 (49.69%)
❍తెలంగాణ పట్టణ జనాభా : 1,36,08,665 (38.9%)
❍తెలంగాణ గ్రామీణ జనాభా : 2,13,95,009 (61.1%)
❍తెలంగాణ ట్రాన్స్‌జెండర్లు : 58,264 (0.16%)
❍తెలంగాణ ఎస్సీ జనాభా : 54,08,800 (15.5%)
❍తెలంగాణ ఎస్టీ జనాభా : 31,77,940 (9.1%)
❍1961లో తెలంగాణ జనాభా : 1,26,94,581
❍2001లో తెలంగాణ జనాభా : 3,09,87,271
❍2011లో తెలంగాణ జనాభా : 3,50,03,674
❍భారతదేశ జనాభాలో తెలంగాణ జనాభా శాతం 2.89%
❍భారతదేశ జనాభాలో తెలంగాణా జనాభా స్థానం 12
❍2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో అధిక జనాభా గల జిల్లా : హైదరాబాద్ 39,43,323
❍అత్యల్ప జనాభా గల జిల్లా : ములుగు 2,94,671

**జనసాంద్రత :**

❍ఒక చదరపు కిలోమీటరు వైశాల్యంలో నివసించే సగటు జనాభాను జనసాంద్రత అంటారు.
❍జనసాంద్రత = మొత్తం జనాభా / మొత్తం విస్తీర్ణం
❍2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో జనసాంద్రత 312.
❍2011 జనాభా లెక్కల ప్రకారం అధిక జనసాంద్రత గల జిల్లా హైదరాబాద్ 18161
❍అల్ప జనసాంద్రత గల జిల్లా ములుగు (71)
❍2011 ప్రకారం భారతదేశ జనసాంద్రత 382 ఉంటే తెలంగాణ జనసాంద్రత 312 ఉన్నది. అంటే జాతీయ జనసాంద్రత కంటే తెలంగాణ జనసాంద్రత తక్కువ.
❍లింగ నిష్పత్తి / స్త్రీ పురుష నిష్పత్తి (సెక్స్ రేషియో) :
❍ప్రతి 1000 మంది పురుషులకు గల స్త్రీల సంఖ్యను తెలిపేది లింగ నిష్పత్తి.
❍లింగ నిష్పత్తి = స్త్రీల సంఖ్య /పురుషుల సంఖ్య ×1000
❍2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో అధిక లింగ నిష్పత్తి గల జిల్లా నిర్మల్ (1046)
❍అత్యల్ప లింగ నిష్పత్తి గల జిల్లా రంగారెడ్డి (950)
❍2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ లింగ నిష్పత్తి 940 ఉంటే తెలంగాణలో 988 ఉంది.
❍2011 జనాభా లెక్కల ప్రకారం జాతీయ లింగ నిష్పత్తి కంటే తెలంగాణ లింగ నిష్పత్తి ఎక్కువ.

**అక్షరాస్యత :**

❍ఒక వ్యక్తిని అక్షరాస్యుడిగా పరిగణించాలంటే 7 సం.లు పైబడినవారు ఏదైనా గుర్తించిన భాషలో చదవడం, రాయడంతో పాటు అర్థం చేసుకునే వారిని అక్షరాస్యులుగా భావిస్తారు.
❍అక్షరాస్యత రేటు = 7 సం.ల కంటే ఎక్కువ వయస్సు కలిగిన అక్షరాస్యత జనాభా /మొత్తం జనాభా ×100
❍2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ అక్షరాస్యత 66.54%
❍పురుష అక్షరాస్యత : 75.04%
❍స్త్రీల అక్షరాస్యత : 57.99%
❍పట్టణ అక్షరాస్యత : 91.09%
❍గ్రామీణ అక్షరాస్యత : 57.30%
❍2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో అధిక అక్షరాస్యత గల జిల్లా : హైదరాబాద్ (83.25%)
❍అత్యల్ప అక్షరాస్యత గల జిల్లా : జోగులాంబ గద్వాల (49.9%)
❍నారాయణ పేట (49.9%)
❍2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ అక్షరాస్యత 73.3% ఉంటే తెలంగాణలో 66.54% ఉంది.
❍2011 జనాభా లెక్కల ప్రకారం జాతీయ అక్షరాస్యత కంటే తెలంగాణ అక్షరాస్యత తక్కువ
❍2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ గ్రామీణ అక్షరాస్యత కంటే పట్టణ అక్షరాస్యత ఎక్కువగా ఉంది.

తెలంగాణ జనాభా

**1. తెలంగాణలో పిల్లల లింగ నిష్పత్తి ఎక్కువగా గల జిల్లా?**
1. సంగారెడ్డి 2. భద్రాద్రి కొత్తగూడెం
3. నిజామాబాద్ 4. కొమ్రుంభీం ఆసిఫాబాద్

**2. షెడ్యూల్ తెగలలో అధిక జనాభా కలిగిన తెగ ఏది?**
1. బంజారా (లంబాడీలు) 2. కోయలు
3. గోండులు 4. ఎరుకుల

**3. క్రింది వానిలో అత్యల్ప జనాభా కలిగిన జిల్లాలు ఆరోహణ క్రమంలో గుర్తించండి?**
1. సిరిసిల్ల, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు
2. ఆసిఫాబాద్, ములుగు, భూపాలపల్లి, సిరిసిల్ల
3. ములుగు, భూపాలపల్లి, ఆసిఫాబాద్, సిరిసిల్ల
4. భూపాలపల్లి, ఆసిఫాబాద్, సిరిసిల్ల, ములుగు

**4. రాష్ట్రంలో లింగ నిష్పత్తి ఎక్కువగా గల జిల్లా**
1. నిజామాబాద్ 2. జగిత్యాల
3. కామారెడ్డి 4. నిర్మల్

**5. క్రింది వాటిని జతపరుచుము**

| తెగ | నివసించే ప్రదేశం |
|---|---|
| 1. చెంచులు | ఎ. ఖమ్మం |
| 2. కొండరెడ్డి | బి. ఆసిఫాబాద్ |
| 3. అంధ్ | సి. మహబూబాబాద్ |
| 4. కోయ | డి. నాగర్ కర్నూల్ |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
4. 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

**6. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - 7 సం.ల పైన ఉన్న వ్యక్తి చదవడం, రాయడం వచ్చి ఉంటే అతడిని అక్షరాస్యుడిగా గుర్తిస్తారు
కారణం (ఆర్) - మొత్తం అక్షరాస్యులు / మొత్తం జనాభా ×1000 = అక్షరాస్యత
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**7. తెలంగాణ రాష్ట్ర జనాభా (2001-11) వృద్ధి రేటు, దేశ జనాభా వృద్ధి రేటు (2001-11)తో పోలిస్తే?**
1. జాతీయ వృద్ధి రేటుకు సమానం
2. జాతీయ వృద్ధి రేటుకు ఎక్కువ
3. జాతీయ వృద్ధి రేటుకు తక్కువ
4. జాతీయ వృద్ధి రేటుకు రెండింతలు ఎక్కువ

**8. 2011 జనగణన ఎవరితో ప్రారంభం అయినది?**
1. ప్రణబ్ ముఖర్జీ 2. రామ్‌నాథ్ కోవింద్
3. అబ్దుల్ కలాం 4. ప్రతిభా పాటిల్

**9. భారతదేశ జనాభాలో తెలంగాణ రాష్ట్ర జనాభా % ఎంత?**
1. 4.89% 2. 3.89%
3. 2.89% 4. 5.89%

**10. రాష్ట్రంలో అత్యధిక జనాభా గల జిల్లాలు అవరోహణ క్రమంలో గుర్తించండి?**
1. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, నల్గొండ
2. నల్గొండ, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్
3. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, నల్గొండ
4. నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్



## తెలంగాణ జనాభా

**11. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - సగటు వెయ్యి మంది పురుషులు గల స్త్రీల సంఖ్యను స్త్రీ పురుష నిష్పత్తి అంటారు.
కారణం (ఆర్) - రాష్ట్రం స్త్రీ పురుష నిష్పత్తి 988:1000
1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**12. రాష్ట్రంలో తక్కువ జనసాంద్రత గల జిల్లా?**
1. వనపర్తి 2. నాగర్ కర్నూల్
3. జయశంకర్ భూపాలపల్లి 4. ములుగు

**13. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ కూలీలు ఎక్కువగా గల జిల్లాలు ఏవి?**
1. ఖమ్మం, హైద్రాబాద్, నల్గొండ
2. ఖమ్మం, సూర్యాపేట, మేడ్చల్, మల్కాజ్‌గిరి
3. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట
4. ఖమ్మం, హైద్రాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి

**14. రాష్ట్రంలో పట్టణ జనాభా శాతం తక్కువగా గల జిల్లా?**
1.వరంగల్ అర్బన్
2. జయశంకర్ భూపాల పల్లి 3. మహబూబాబాద్
4. వరంగల్ రూరల్

**15. మొత్తం శ్రామికులను పరిగణనలోకి తీసుకుంటే శ్రామికులు ఎక్కువగా గల జిల్లాలు ఏవి?**
1. హైద్రాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, జనగామ
2. హైదరాబాద్, రంగారెడ్డి, జగిత్యాల
3. కొమురంభీం, ఆసిఫాబాద్, జనగామ, రాజన్న సిరిసిల్ల
4. జగిత్యాల, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి

**16. రాష్ట్రంలో ఎస్.టి. జనాభా శాతం ఎక్కువగా గల జిల్లా?**
1. భద్రాద్రి కొత్తగూడం 2. మహబూబాబాద్
3. ఖమ్మం 4. వరంగల్ రూరల్

**17. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) : ఒక చదరపు కిలోమీటరు ప్రాంతంలో నివసించే జనాభాను జనసాంద్రత అంటారు.
కారణం (ఆర్) : రాష్ట్ర సగటు జనసాంద్రత 312 చ.కి.మీ.కి
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**18. క్రింది వానిలో సరైన ప్రవచనాలను గుర్తించండి**
ఎ. 2011 జనగణన లెక్కల నినాదం 'అవర్ సెన్సస్ అవర్ ఫ్యూచర్'
బి. 2011 జనగణన రిజిస్ట్రార్ జనరల్ - చంద్రమౌళి
సి. 2021 జనాభా లెక్కల డిజిటల్ సేకరణ కనసాగుతోంది.
డి. 2021 జనాభా లెక్కల రిజిస్ట్రార్ వివేక్ జోషి
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**19. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా ఎంత?**
1. 3,50,03,674 2. 3,50,33,674
3. 2,50,03,764 4. 3,50,03,476

**20. 2001-11 మధ్య తెలంగాణలో అదనంగా పెరిగిన జనాభా ఎంత?**
1. 40.0 లక్షలు 2. 40.2 లక్షలు
3. 50.0 లక్షలు 4. 50.2 లక్షలు

**21. 2011 జనాభా లెక్కల ప్రకారం జాతీయ అక్షరాస్యత కంటే రాష్ట్ర అక్షరాస్యత?**
1. ఎక్కువ 2. తక్కువ
3. దాదాపు సమానం 4. ఏదీకాదు

**22. జనాభా అంటే?**
1. మానవ వనరులు
2. వ్యక్తుల పూర్తి సమూహం 3. మానవవనరుల సమూహం
4. పైవన్నీ

**23. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభాలో తెలంగాణ జనాభా శాతం?**
1. 2.89% 2. 2.20%
3. 1.8% 4. 1.4%

**24. ప్రతి 1000 మంది పురుషులకు గల స్త్రీల సంఖ్యను ఏమంటారు?**
1. స్త్రీ, పురుష నిష్పత్తి 2. లింగ నిష్పత్తి
3. సెక్స్ రేషియో 4. పైవన్నీ

జవాబులు :
1)2, 2)1, 3)3, 4)4, 5)2, 6)1, 7)3, 8)4, 9)3, 10)1, 11)2, 12)4, 13)3, 14)4, 15)1, 16)2, 17)1, 18)4, 19)1, 20)2, 21)2, 22)4, 23)1, 24)4



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ,
హైదరాబాద్.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థ

## APPSC గ్రూప్-1, 2 JL, DL

**1. డియర్ మని అంటే ఏమిటి?**
ఎ. ఉత్పత్తి పెంచడం
బి. ద్రవ్యోల్బణం కంట్రోల్ చేయడం
సి. దిగుమతులు తగ్గించడం
డి. ఎగుమతులు తగ్గించడం.

**2. క్రింది అంశాలను జత పరచండి**
స్టీలు ప్లాంటు — సహాయం చేసిన దేశం
1. బొకారో — ఎ. రష్యా
2. బిలాయ్ — బి. ఇంగ్లాండ్
3. దుర్గాపూర్ — సి. జర్మనీ
4. రూర్కెలా — డి. ఫ్రాన్స్
ఎ. 1-ఎ, 2-ఎ, 3-బి, 4-సి
బి. 1-బి, 2-ఎ, 3-సి, 4-సి
సి. 1-సి, 2-బి, 3-ఎ, 4-సి
డి. 1-సి, 2-బి, 3-ఎ, 4-డి

**3. బ్యాంకు రేటు అంటే ఏమిటి?**
ఎ. బ్యాంకుకు ఖాతాదారు నుండి వసూలు చేయు వడ్డీరేటు
బి. ప్రభుత్వ బ్యాంకుల నుండి వసూలు చేయు వడ్డీరేటు
సి. ఒక బ్యాంకు మరొక బ్యాంకు నుండి వసూలు చేసే వడ్డీరేటు
డి. రిజర్వుబ్యాంకు వాణిజ్య బ్యాంకుల నుండి వసూలు చేసే వడ్డీ రేటు

**4. హోం చార్జీలు అంటే ఏమిటి?**
ఎ. గృహానికి సంబంధించిన అద్దెలు
బి. తూర్పు ఇండియా కంపెనీకి చెల్లించే బాకీలు
సి. తూర్పు ఇండియా కంపెనీ, ఇంగ్లాండులోని భారతదేశ వ్యవహారాలు చూసే ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్స్
డి. బ్రిటీష్ వారి విదేశీ వ్యాపార ఎగుమతుల విలువ

**5. స్వేచ్ఛా వ్యాపార విధానం అంటే ఏమిటి?**
ఎ. స్వేచ్ఛగా జాతీయ వర్తకం
బి. స్వేచ్ఛగా ఎగుమతి దిగుమతులు
సి. పరిశ్రమలపై ఆంక్షలు విధించకపోవటం
డి. ఏదీకాదు

**6. అంత్యోదయ అన్నయోజన గురించి నిజం కానిది ఏది?**
ఎ. 3 రూపాయలకు కిలో బియ్యం
బి. దారిద్ర్య రేఖకు కిందవున్న ప్రజలందరికీ ఉద్దేసించిన పథకం
సి. నిరుపేదలకు ఉద్దేశించిన పథకం
డి. ప్రతినెల 35 కిలోల ఆహారధాన్యాలను ఇస్తారు.


**7. ప్రచ్ఛన్న నిరుద్యోగిత అంటే ఏమిటి?**
ఎ. పనిలేని వ్యక్తులు
బి. పనిచేయడం ఇష్టం లేని వ్యక్తులు
సి. కొద్దిమందితో అయ్యేపనికి ఎక్కువమందిని నియమించడం
డి.60 సంవత్సరాల వయస్సు పైబడిన నిరుద్యోగులు

**8. క్రింది వాటిని జతపరచండి.**
ఎ. జనాభా విభాజక సంవత్సరం — 1. 1950
బి. పారిశ్రామిక విధానం ఏర్పాటు — 2. 1921
సి. ప్లానింగ్ కమిషన్ ఏర్పాటు — 3. 1969
డి. 14 బ్యాంకులను జాతీయం చేసింది — 4. 1956
ఎ. ఎ-1, బి-2, సి-4, డి-3
బి. ఎ-2, బి-4, సి-1, డి-3
సి. ఎ-4, బి-2, సి-3, డి-1
డి. ఎ-4, బి-3, సి-2, డి-1

**9. క్రింది వాటిని క్రమంగా జతపరచండి.**
అబ్రివేషన్ — చేయుపని
ఎ. సిఎఆర్‌టి — 1. చిన్న పరిశ్రమలు
బి. ఐసిఐసిఐ — 2. వ్యవసాయరంగం
సి. ఎన్ఏఎఫ్ఇడి — 3. గ్రామీణ సాంకేతిక ప్రగతి
డి. ఎన్‌యస్‌ఐసి — 4. ఫైనాన్షియల్ సంస్థలు
ఎ. ఎ-3, బి-4, సి-2, డి-1
బి. ఎ-1, బి-2, సి-4, డి-3
సి. ఎ-4, బి-3, సి-1, డి-2
డి. ఎ-1, బి-3, సి-4, డి-2

**10. క్రింది వాటిని జతపరచండి :**
బ్యాంకులు — స్థాపించిన సంవత్సరం
1. ఆర్‌బిఐ — ఎ. 1982
2. నాబార్డ్ — బి. 1935
3. ఆర్ & బి — సి. 1964
4. యుటిఐ — డి. 1975
5. యల్‌ఐసి — ఇ. 1956
ఎ. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
బి. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి, 5-సి
సి. 1-సి, 2-బి, 3-ఎ, 4-డి, 5-సి
డి. 1-డి, 2-సి, 3-బి, 4-డి, 5-సి

**11. 2003 డిసెంబరు 19 నాటికి భారతదేశ విదేశీమారకం నిల్వలు చారిత్రాత్మకంగా అత్యధిక స్థాయిని చేరి 110.48 మిలియన్లు వద్ద నిలిచింది.**




## డియర్ మని అంటే ఏమిటి?

**అయితే 1994-1995 సంవత్సరం ప్రారంభంలో భారతదేశపు విదేశీ మారక ద్రవ్యం ఎంత?**
ఎ. 4834.30 మి. డాలర్లు
బి. 4577.70 మి. డాలర్లు
సి. 6331.20 మి.డాలర్లు
డి. 5648.20 మి.డాలర్లు

**12. క్రిందివాటిని పోల్చండి**
కమిటీ — సంబంధించిన అంశం
1. కేల్కర్ కమిటీ — ఎ. ఆర్థిక సంస్కరణలు
2. నరసింహం కమిటీ — బి. ప్రాంతీయ బ్యాంకులు
3. కె.బసు కమిటీ — సి. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
4. చంద్రశేఖర్ కమిటీ — డి. షేర్ల బదిలీలు
ఎ. 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
బి. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
సి. 1-సి, 2-ఎ, 3-డి, 4-బి
డి. ఏదీకాదు

**13. క్రింది వాటిని జతచేయండి :**
పన్నులు — స్థాపించిన సంవత్సరం
1. ఎక్సైజ్ పన్ను — ఎ. 1938
2. అమ్మకం పన్ను — బి. 1894
3. సంపద పన్ను — సి. 1917
4. కార్పోరేషన్ పన్ను — డి. 1957
ఎ. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
బి. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
సి. 1-సి, 2-బి, 3-డి, 4-ఎ
డి. 1-డి, 2-సి, 3-ఎ, 4-బి

**14. క్రింది వాటిని జతపరచండి :**
అంశము — పథకం
1. 55సం. పైబడిన వృద్ధుల కోసం — ఎ. వరిష్ట పించన్ బీమా
2. దారిద్ర్య రేఖకు దిగువున వారు — బి. సార్వజనీన ఆరోగ్యబీమా
3. 6-14 సం. పిల్లలకు ప్రాథమిక విద్య — సి. సర్వశిక్ష అభియాన్
4. ప్రసూతి మరణాలు నివారించుటకు — డి. జనన సురక్ష యోజన
ఎ. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
బి. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
సి. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
డి. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

**15. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర శాసనసభకు సమర్పించిన ఆర్థిక సర్వే (2003-2004) ప్రకారం క్రిందివాటిలో ఏది నిజం?**
ఎ. భూమి విస్తీర్ణంలో చూస్తే దేశంలో ఆంధ్రప్రదేశ్ 5వ స్థానం, జనాభా ప్రకారం 6వ స్థానం
బి. జనాభా రీత్యా 5వ స్థానం, భూమి విస్తీర్ణం రీత్యా 6వ స్థానం
సి. భూమి విస్తీర్ణం రీత్యా మరియు జనాభా రీత్యా కూడా 5వ స్థానం
డి. భూమి విస్తీర్ణం రీత్యా మరియు జనాభా రీత్యా కూడా 6వ స్థానం

**16. క్రింది వాటిలో అంతర్జాతీయ మంచినీటి సంవత్సరం 2003 లక్ష్యాలు ఏమిటి?**
ఎ. వినియోగదారులలో మంచినీటి కరువు విషయంలో అవగాహన పెంచడం
బి.నిర్ణయాలు తీసుకోవటంలో సామాజిక భాగస్వామ్యం
సి. నీటిని వృథా కాకుండా వినియోగించడం
డి. నీటి నాణ్యత పెంచడం
ఎ. ఎ,బి,సి — బి. బి,సి,డి
సి. సి,డి — డి. పైవన్నీ

**17. క్రింది వాటిని జతపరచి సరైన సమాధానం తెలపండి.**
ప్రణాళిక — సంవత్సరం
ఎ. మొదటి ప్రణాళిక — 1. 1966-69
బి. నిరంతర ప్రణాళిక — 2. 1966-74
సి. వార్షిక ప్రణాళిక — 3. 1951-56
డి. నాలుగవ ప్రణాళిక — 4. 1978-79
ఎ. ఎ-1, బి-2, సి-3, డి-4
బి. ఎ-2, బి-1, సి-4, డి-3
సి. ఎ-3, బి-4, సి-1, డి-2
డి. ఎ-3, బి-2, సి-1, డి-4

**18. క్రింది వాటిని జతపరచండి :**
అంశము — కమిటీ
ఎ. గ్రామీణ చిన్నతరహా పరిశ్రమలు — 1.దత్ కమిటీ
బి. ప్రత్యక్ష పన్నులు — 2. రాజ్ కమిటీ
సి. వ్యవసాయ పన్ను — 3. వాంచు కమిటీ
డి. పారిశ్రామిక లైసెన్స్ విధానం — 4. కార్వే కమిటీ
ఎ. ఎ-1, బి-2, సి-3, డి-4
బి. ఎ-4, బి-3, సి-2, డి-1
సి. ఎ-1, బి-4, సి-3, డి-2
డి. ఎ-2, బి-3, సి-4, డి-1

**19. క్రింది వాటిని జతచేయండి :**
ఎ. మొదటి ప్రణాళిక — 1. పారిశ్రామికీకరణ పెరుగుదల
బి. రెండవ ప్రణాళిక — 2. సామాజిక అభివృద్ధి
సి. మూడవ ప్రణాళిక — 3. కనీస అవసరాల కార్యక్రమాలు
డి. నాలుగవ ప్రణాళిక — 4. స్వయం సమృద్ధి వృద్ధి స్థిరత్వం
ఇ. ఐదవ ప్రణాళిక — 5. పేదరిక నిర్మూలన
ఎ. ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
బి. ఎ-2, బి-1, సి-3, డి-4, ఇ-5
సి. ఎ-2, బి-3, సి-1, డి-4, ఇ-5
డి. ఎ-2, బి-1, సి-4, డి-5, ఇ-3

**20. క్రింది అంశాలను జతపరచండి :**
ఎ. నాఫెడ్ — 1. గ్రామీణ ఉద్యోగ పథకం
బి. నాబార్డ్ — 2. గ్రామీణ స్వయం ఉపాధి పథకం
సి. ట్రైసమ్ — 3. మార్కెటింగ్ సహకార వ్యవసాయం
డి. ఎన్‌ఆర్‌ఇపి — 4. గ్రామీణ అభివృద్ధి బ్యాంక్
ఎ. ఎ-4, బి-2, సి-1, డి-3
బి. ఎ-3, బి-4, సి-2, డి-1
సి. ఎ-4, బి-3, సి-1, డి-2
డి. ఎ-3, బి-4, సి-1, డి-2


**21. క్రింది వాటిని జతపరచండి :**
ఎ. మౌలిక పరిశ్రమలు — 1. ఫెర్టిలైజర్
బి. వ్యూహాత్మక కీలక పరిశ్రమలు — 2.పెట్రోలియం
సి. క్లిష్టమైన పరిశ్రమలు — 3. ఆటోమొబైల్
డి. వస్తువుల ఆధారంలో వున్న పరిశ్రమలు — 4. గ్రామీణ అభివృద్ధి బ్యాంక్
ఎ. ఎ-4, బి-2, సి-3, డి-1
బి. ఎ-4, బి-1, సి-2, డి-3
సి. ఎ-1, బి-4, సి-2, డి-3
డి. ఎ-2, బి-4, సి-3, డి-1

**22. క్రింది వాటిని పోల్చండి**
ఎ. వెనుకబడిన భారతదేశ వ్యవసాయం — 1. పంట మార్పిడి
బి. గ్యాంబ్లింగ్ రైన్స్ — 2. అనిశ్చిత వర్షపాతం
సి. పశువుల ఎరువు తక్కువగా ఉండటం — 3. కాలువలు
డి. పెరియార్ విధానం — 4. దక్షిణ భారతదేశం
ఎ. ఎ-1, బి-3, సి-2, డి-4
బి. ఎ-1, బి-3, సి-4, డి-2
సి. ఎ-3, బి-2, సి-1, డి-4
డి. ఎ-2, బి-4, సి-1, డి-3

**23. ఒకదేశం సమతౌల్య వర్తకాన్ని క్రింది అంశాలలో ఏది సూచిస్తుంది?**
ఎ. బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్
బి. బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్+నికర అదృశ్యాలు
సి. బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ - నికర అదృశ్యాలు
డి. ఎగుమతులు - దిగుమతులు

**24. డంకల్ డ్రాఫ్ట్ దేనికి సంబంధించినది?**
ఎ. న్యూక్లియర్ నాన్ ప్రోలిపిరేషన్
బి. డ్రగ్ ట్రాఫికింగ్
సి. ఇంటర్ నేషనల్ ట్రాఫికింగ్ డి. ప్రపంచీకరణ

**జవాబులు :**
1)బి, 2)ఎ, 3)డి, 4)సి, 5)బి, 6)బి, 7)సి, 8)బి, 9)బి, 10)బి, 11)ఎ, 12)ఎ, 13)ఎ, 14)ఎ, 15)సి, 16)డి, 17)సి, 18)బి, 19)బి, 20)బి, 21)సి, 22)సి, 23)డి, 24)సి



Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering
College, Angallu

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**జూన్ 17 - జూన్ 23**

- భారత్-బంగ్లాదేశ్‌ల మధ్య పలు ఒప్పందాలు జరిగాయి. ప్రధాని మోదీ, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా సమక్షంలో ఇరుదేశాల మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. ప్రధాని మోదీ నేతృత్వంలో కొత్త సర్కార్ కొలువు తీరిన తరువాత తొలిసారి షేక్ హసీనా భారత పర్యటనకు వచ్చారు. హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోదీతో షేక్ హసీనా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. పలు రంగాల్లో ఇరు దేశాల మధ్య ఉన్న సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరు దేశాధినేతలు నిర్ణయించారు.
- దోమల ద్వారా సంక్రమిస్తున్న ఏవియన్ మలేరియా వ్యాధి బారినపడి హవాయి దీవుల్లో హనీక్రీపర్ పక్షులు మరణిస్తున్నాయి. ఇప్పటికే 33 జాతుల హనీ క్రీపర్ పక్షులు అంతరించిపోవడంతో ఈ పక్షులను కాపాడేందుకు అధికారులు సంతానోత్పత్తిని నిరోధించే 'ఒల్బాచియా' అనే సహజసిద్ధమైన బ్యాక్టీరియాను కలిగి ఉండే మగ దోమలను హెలికాప్టర్ల ద్వారా విడుదల చేస్తున్నారు. వీటితో జతకట్టిన ఆడ దోమలు గుడ్లను పొదగలేవు. దోమల బెడద తగ్గి హనీక్రీపర్ పక్షుల సంతతి పెరుగుతుంది.
- వాయుకాలుష్యం కారణంగా 2021లో ప్రపంచ వ్యాప్తంగా 81లక్షల మంది ప్రాణాలు కోల్పోయినట్టు అమెరికాకు చెందిన హెల్త్ ఎఫెక్ట్స్ ఇన్‌స్టిట్యూట్ (హెచ్ఈఐ) పేర్కొంది.
- హిజాబ్‌తో పాటు ఇతర ఇస్లాం సంప్రదాయ దుస్తుల ధారణపై తజికిస్తాన్ నిషేధం విధించింది.
- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉత్తర కొరియా పర్యటనలో ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌తో నూతన భాగస్వామ్య ఒప్పందంపై సంతకం చేశారు.
- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండు దేశాల పర్యటనలో భాగంగా వియత్నాం చేరుకున్నారు.
- టిబెట్ సంస్కృతిని చెరిపివేయడానికి చైనా ప్రయత్నిస్తున్నదని అమెరికా ప్రతినిధుల సభ మాజీ స్పీకర్ నాన్సీ పెలోసీ ఆరోపించారు.
- ఆగ్నేయాసియా దేశాల్లో ప్రప్రథమంగా థాయ్‌లాండ్ స్వలింగ వివాహాన్ని చట్టబద్ధం చేసే బిల్లుకు ఆమోదం తెలిపింది.

## రాష్ట్రీయం

**జూన్ 17 - జూన్ 23**

- ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ బాధ్యతలు స్వీకరించారు.
- ఏపీ 16వ అసెంబ్లీ స్పీకర్‌గా చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డీజీపీగా సీహెచ్ ద్వారకా తిరుమలరావు బాధ్యతలు స్వీకరించారు.
- ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్‌గా దమ్మాలపాటి శ్రీనివాస్ నియమితులయ్యారు.
- తిరుమల తిరుపతి దేవస్థానం కొత్త ఈవోగా ఐఏఎస్ అధికారి జే శ్యామలరావు బాధ్యతలు స్వీకరించారు.
- ఏపీలో కొత్త ప్రభుత్వం పాత ప్రభుత్వ పథకాల పేర్లను మార్చింది. జగనన్న విద్యా, వసతి దీవెనల పథకాలకు పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్‌గా, జగనన్న విదేశీ విద్యా దీవెనకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధిగా, వైఎస్ఆర్ కల్యాణమస్తు పథకానికి చంద్రన్న పెళ్లికానుకగా, వైఎస్ఆర్ విద్యోన్నతి పథకానికి ఎన్టీఆర్ విద్యోన్నతిగా, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పథకాన్ని సివిల్ సర్వీసెస్ పరీక్షల ప్రోత్సాహకంగా మార్చారు.
- కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును పొడిగించారు.






## జాతీయం

**జూన్ 17 - జూన్ 23**

- పునర్వినియోగ వాహక నౌక పుష్పక్ ల్యాండింగ్ ఎక్స్‌పరిమెంట్‌లో ఇస్రో మూడోసారి విజయన్ని సాధించింది. పుష్పక్ పూర్తిగా పునర్వినియోగ పరచదగిన సింగిల్ స్టేజ్-టు-ఆర్బిట్ వాహనం. కర్ణాటకలోని చిత్రదుర్గ ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్‌లో ఈ ట్రయల్ ప్రయోగాన్ని నిర్వహించారు. దాదాపు 320 కిలో మీటర్ల వేగంతో నేల మీదకు దిగిన పుష్పక్ సొంతంగా రన్‌వే పై ల్యాండ్ అయింది.
- పరీక్షలను లీకేజీ లేకుండా సజావుగా, న్యాయబద్ధంగా నిర్వహించడం, యంత్రాంగాన్ని మెరుగు పరచడం, డేటా సెక్యూరిటీ ప్రోటోకాల్‌ను మెరుగు పరచడం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరుపై సిఫారసులు చేయటానికి కేంద్రం ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ కే రాధాకృష్ణన్ నేతృత్వంలో కమిటీని నియమించింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ బీజే రావు, ఢిల్లీ ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ రణదీప్ గులేరియా ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు.
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ సింగ్‌ను కేంద్రం తొలగించింది.
- అయోధ్యలో బాల రాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేసిన ఆలయ ప్రధాన పూజారి పండిట్ లక్ష్మీకాంత్ దీక్షిత్ (86) కన్నుమూశారు.



- ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లను 50నుంచి 65 శాతానికి పెంచుతూ బీహార్‌లో నితీశ్ కుమార్ ప్రభుత్వ నిర్ణయాన్ని పాట్నా హైకోర్టు కొట్టివేసింది. ఆర్థికంగా వెనకబడినవారికి 10శాతం రిజర్వేషన్లు కలిపి మొత్తం రిజర్వేషన్లు 75శాతానికి చేరాయి.
- లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా భర్తృహరి మహతాబ్‌ను నియమించారు.
- ప్రపంచంలోనే ఎత్తైన చీనాబ్ రైల్వే బ్రిడ్జ్‌పై సంగల్‌దాన్ నుంచి రియాసి మధ్య ఓ ప్యాసింజర్ రైలును నడి ట్రయల్ రన్ నిర్వహించారు.
- కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా సృష్టించిన అందగత్తెల కోసం ప్రపంచంలోనే తొలిసారి నిర్వహించిన 'ఫ్యాన్‌వ్యూ'లో భారత ఏఐ అందగత్తె జారా శతావరి మిస్ ఏఐ టాప్-10లో నిలిచింది.
- ఆర్మీ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు తీవ్రమైన కాలిన గాయాలకు చికిత్స అందించేందుకు భారత ఆర్మీ తొలిసారిగా స్కిన్ బ్యాంకును ప్రారంభించింది.
- కేరళలోని వయనాడ్ ఎంపీ పదవికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజీనామా చేశారు.
- జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్‌తో (ఎన్ఎస్ఏ) అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలివన్ ఢిల్లీలో సమావేశమయ్యారు.
- భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య.. పేర్లతో తీసుకొచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలు జూలై 1 నుంచి అమల్లోకి రానున్నాయి.
- పబ్లిక్ పరీక్షల్లో పేపర్ లీక్‌లు, చీటింగ్‌లను అరికట్టడానికి ప్రభుత్వం పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) చట్టం తెచ్చింది. ఈ చట్టం ప్రకారం ప్రధాన సంస్థలు నిర్వహించే పరీక్షలలో అవకతవకలకు పాల్పడినా, పరీక్ష పేపర్లను బయటికి తెచ్చినా, ప్రశ్నలు, జవాబులను లీక్ చేసినా, కంప్యూటర్ నెట్‌వర్క్‌ను ట్యాంపరింగ్ చేసినా, నిందితులకు 5 నుంచి 10 ఏళ్ల వరకు జైలుశిక్షతోపాటు రూ.కోటి వరకు జరిమానా విధిస్తారు.
- గుజరాత్‌లోని గాంధీనగర్ రాష్ట్రీయ రక్షా యూనివర్సిటీలో ఒలింపిక్ రీసెర్చ్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పీటీ ఉష ప్రారంభించారు.

# విద్య, ఉద్యోగ సమాచారం



**స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఎస్సై రాత పరీక్ష తేదీలు**

- ఢిల్లీ పోలీసు, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్)లో సబ్-ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి సంబంధించిన రాత పరీక్ష జూన్ 27, 28, 29 తేదీల్లో నిర్వహించనున్నట్లు కమిషన్ తెలిపింది. రాత పరీక్ష ఆన్‌లైన్ విధానంలో జరుగుతుంది. ఇప్పటికే పేపర్1 అభ్యర్థుల రోల్ నంబర్, పరీక్ష కేంద్రం వివరాలను వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసి రోల్‌నంబర్, పరీక్ష కేంద్రం, నిర్వహణ తేదీ తదితర వివరాలను తెలుసుకోవచ్చు. పరీక్ష హాల్ టికెట్లు రెండు రోజుల్లో విడుదల కానున్నాయి.
- మొత్తం 4187 సబ్-ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాల భర్తీకి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ వెలువరించింది. ఈ నియామక ప్రక్రియ ద్వారా ఢిల్లీ పోలీసు విభాగంతో పాటు కేంద్ర సాయుధ బలగాలైన (సీఏపీఎఫ్) బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్‌బీలోసబ్-ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలు భర్తీ చేస్తారు. పేపర్-1, 2 రాత పరీక్ష, పీఈటీ, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్ (పీఎస్టీ), డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ తదితరాల ఆధారంగా అభ్యర్థుల తుది ఎంపిక జరుగుతుంది. తెలుగు రాష్ట్రాల్లో గుంటూరు, కర్నూలు, రాజమండ్రి, తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, నెల్లూరు, చీరాల, విజయనగరం, హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ నగరాల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.

**డీఎస్సీ పరీక్షకు మొత్తం 2,79,956 దరఖాస్తులు**

- తెలంగాణ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి డీఎస్సీ దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. 11,062 పోస్టుల భర్తీకి జారీచేసిన డీఎస్సీ నోటిఫికేషన్ కు మొత్తం 2,79,956 దరఖాస్తులు అందాయి. బీఈడీ పూర్తిచేసిన వారు టెట్ పాసైతే స్కూల్ అసిస్టెంట్‌లోనే రెండు మెథడాలజీ సబ్జెక్టులకు దరఖాస్తు చేసుకోవడానికి వెసులుబాటు ఉంటుంది. ఆ ప్రకారం ఒక్కో అభ్యర్థి రెండు సబ్జెక్టులకు దరఖాస్తు చేసుకుని ఉంటే డీఎస్సీకి పోటీపడే అభ్యర్థుల సంఖ్య 2 లక్షల వరకే ఉంటుందని విద్యాశాఖ అంచనా వేస్తోంది. ఆ లెక్కన చూస్తే ఒక్కో పోస్టుకు సుమారు 25 మంది పోటీ పడుతున్నారు.



**అత్యధికంగా హైదరాబాద్‌లో....**

- అత్యధికంగా హైదరాబాద్ జిల్లా నుంచి 27,027 దరఖాస్తులురాగా, నల్గొండ నుంచి 15,610 దరఖాస్తులు అందాయి. 5 శాతం నాన్‌లోకల్ కోటా ఉండటంతో ఇతర జిల్లాల వారు సైతం హైదరాబాద్ జిల్లాకు దరఖాస్తు చేసుకున్నారు. అతి తక్కువగా మేడ్చల్ జిల్లా నుంచి 2,265 మాత్రమే వచ్చాయి. ఆ తర్వాత జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి 2,828 దరఖాస్తులు అందాయి. ప్రభుత్వం డీఎస్సీకి ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చినందున టెట్‌లో అర్హత సాధించిన వారిలో 23,919 మంది ఫీజు చెల్లించకుండానే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఇక డీఎస్సీ పరీక్షలు జులై 17 నుంచి 31 వరకు ఆన్‌లైన్ లో జరగనున్న సంగతి తెలిసిందే. పరీక్షకు వారం రోజుల ముందు హాల్ టికెట్లు వెలువడే అవకాశం ఉంది.

**సీఎస్ఐఆర్ యూజీసీ నెట్ జూన్-2024 వాయిదా**

- జూన్ 25, 26, 27 తేదీల్లో జరగాల్సిన సీఎస్ఐఆర్ యూజీసీ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్) జూన్-2024 వాయిదా వేస్తున్నట్లు యూజీసీ ప్రకటించింది. ఈ మేరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) అధికారిక ప్రకటనను విడుదల చేసింది. తాజా పేపర్ లీక్‌ల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్టీఏ తన ప్రకటనలో వెల్లడించింది. పరీక్ష నిర్వహణ కొత్త తేదీని త్వరలో వెబ్‌సైట్లో వెల్లడిస్తారు. ఇప్పటికే నిర్వహించిన యూజీసీ నెట్ 2024 పరీక్షను విద్యా మంత్రిత్వ శాఖ రద్దు చేసింది. పరీక్ష జరిగిన ఒక రోజు తర్వాత పేపరు లీకైందనే సమాచారంతో ఈ నిర్ణయం తీసుకుంది.

**ఉచితంగా డీఎస్సీ కోచింగ్**

- ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్. సవిత రాష్ట్రంలోని బీసీ స్టడీ సర్కిల్లలో వెనకబడిన తరగతుల విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉచితంగా డీఎస్సీ కోచింగ్ అందించే దస్త్రంపై తొలి సంతకం చేశారు. ఎన్టీఆర్ విదేశీ విద్య పథకం కొనసాగింపు పథకంపై రెండో సంతకం చేశారు.

**సీపీగెట్ పరీక్షల షెడ్యూల్**

- తెలంగాణ రాష్ట్రంలోని పీజీ కాలేజీల్లో ఎమ్మెస్సీ, ఎంఏ, ఎంకాం, ఎంపీఈడీ కోర్సు ప్రవేశాలకు ఉస్మానియా యూనివర్సిటీ టీజీ సీపీగెట్ పరీక్ష నిర్వహిస్తోంది. సీపీగెట్ పరీక్షలు జూలై 6వ తేదీ నుంచి కంప్యూటర్ ఆధారిత విధానంలో ప్రారంభమై జూలై 17వ తేదీతో ముగియనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 44,604 పీజీ సీట్లు అందుబాటులో ఉన్నాయి. రూ.2 వేల ఆలస్య రుసుముతో జూన్ 30 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలను టీఎస్ సీపీగెట్https:// www.osmania.ac.in% https:// cpget. tsche.ac.in%/ వెబ్‌సైట్లలో చూడొచ్చు.

**26 నుంచి టీజీటీ సర్టిఫికెట్ వెరిఫికేషన్**

- తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థలో ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ (టీజీటీ)గా సెలెక్ట్ అయిన వారికి జూన్ 26 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు.